స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

**పత్రికా స్వేచ్ఛపై కేటీఆర్ ఆందోళన**

- 2029 ఎన్నికల్లో జెన్‌జీ, యువతే నిర్ణయాత్మక శక్తి
- మీడియా నిర్భయంగా నిజాలు రాయాలి
- హేట్ స్పీచ్ బిల్లుకు ముందు పాలకులే
- విద్వేష ప్రసంగాలు మానాలి

2 లో..

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 74 | ఆదివారం, 2 ఆగస్టు, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 74 | SUNDAY, AUGUST 2, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |

## స్వర్ణాంధ్ర విజన్‌కు

# ఇదొక శుభదినం

- భోగాపురం ఎయిర్‌పోర్టు.. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త రన్‌వే
- నూతన ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయి
- చంద్రబాబు విజన్‌తో ఏపీ అభివృద్ధిలో పరుగెడుతోంది
- 12 ఏళ్లలో దేశంలో కొత్తగా 166 విమానాశ్రయాలు నిర్మించాం
- విమానం ఎక్కాలన్న పేదల కల సాకారం చేస్తున్నాం
- భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవంలో ప్రధాని నరేంద్ర మోడీ
- రూ.18వేల కోట్ల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం



**ఉత్తరాంధ్ర అభివృద్ధికి సింహద్వారం.. భోగాపురం:** కేంద్ర మంత్రి రామ్మోహన్

**దేశాన్ని వికసిత్ భారత్‌గా నడిపిస్తున్న మోడీ** పవన్ కళ్యాణ్ (డిప్యూటీ సీఎం)

**ఎర్రబస్సు రాదన్న చోటకు ఎయిర్ బస్సు వచ్చింది:** - మంత్రి లోకేష్

పూర్తి వివరాలు 2 లో..

విజయనగరం, ఆగస్టు1 (వార్త వేదిక సూర్య):

స్వర్ణాంధ్ర విజన్‘2047 సాకారానికి నేడు కీలకమైన రోజు అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రూ.18 వేల కోట్లతో శనివారం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయని ఆయన చెప్పుకొచ్చారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నా రా చంద్రబాబు నాయుడుతో కలిసి ప్రధాని మో దీ ప్రారంభించారు. అనంతరం జరిగిన భారీ బహిరంగ సభలో మోదీ మాట్లాడుతూ.. ’ఈ నూతన ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయన్నారు. కొత్త ప్రాజెక్టులు ఎయిర్, రోడ్ కనెక్టివిటీని పెంపొందిస్తాయి. సింహాచలం అప్పన్న, పైడితల్లి అమ్మవారికి మిగతా 2లో..



## ఉత్తరాంధ్ర కలలకు రెక్కలొచ్చాయ్

- హేళన చేసిన వారు అడ్రస్ లేకుండా పోయారు
- కష్టాల్లో ఉన్న ఏపీని ఆదుకున్న ప్రధాని మోడీ
- పోలవరం, రైల్వేజోన్, విశాఖ ఉక్కును కాపాడిన ప్రధాని
- ఉత్తరాంధ్ర దిశ మారబోతోంది: చంద్రబాబు

2 లో..



# నల్ల చెరువుకు మహర్దశ

## హైడ్రా పునరుద్ధరణతో జలకళ

- నల్ల చెరువు పునరుద్ధరణపై సీఎం రేవంత్ హర్షం

హైదరాబాద్, ఆగస్టు 1 (వార్త వేదిక సూర్య):

ఒకప్పుడు ప్లాస్టిక్ వ్యర్థాలు, మురుగు నీటితో కళ తప్పిన ఉప్పల్ నల్లచెరువు ఇప్పుడు వర్షపు నీటితో కళకళలాడుతోంది. హైడ్రా చేపట్టిన సమగ్ర పునరుద్ధరణ పనుల ఫలితంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువు వరద నీటితో నిండిపోయి మళ్లీ జీవం పోసుకుంది. హైడ్రా చేపట్టిన పునరుద్ధరణలో భాగంగా వరద నీరు చెరువులోకి చేరేలా ప్రత్యేక డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేసింది. అదే సమయంలో మురుగు నీరు చెరువులోకి రాకుండా ప్రత్యేక బైపాస్ కాలువను నిర్మించింది. దీంతో భారీ వర్షాల సమయంలో వరద నీరు సురక్షితంగా చెరువులోకి చేరుతుండగా, మిగతా 2లో..



# పెట్టుబడులే లక్ష్యం..

- ఆగస్ట్ 20 నుంచి పది రోజుల పాటు వివిధ దేశాల్లో సీఎం రేవంత్ విదేశీ పర్యటన



హైదరాబాద్, ఆగస్టు 1 (వార్త వేదిక సూర్య):

తెలంగాణకు భారీ పెట్టుబడులు తీసుకురావడ మే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి త్వరలో విదే శీ పర్యటనకు వెళ్లనున్నారు. ఆగస్టు 20 నుంచి సెప్టెంబరు 8 వరకు దాదాపు 20 రోజులపాటు వివి ధ దేశాల్లో సీఎం పర్యటించనున్నారు. అమెరికా, యకే సహా మరికొన్ని కీలక దేశాలకు ఆయన వెళ్ల నున్నట్టు సమాచారం. అయితే ఆయా దేశాల్లోని కం పెనీల ప్రతినిధులు, అపాయింట్‌మెంట్‌ల నేపథ్యం లో సీఎం టూర్ షెడ్యూల్ ఆగస్టు 20‘23 తేదీల మధ్య ఉండవచ్చని కూడా అధికార వర్గాల ద్వారా తెలిసింది. ఈ పర్యటనలో ప్రపంచ ప్రఖ్యాత కంపెనీ ల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడి సంస్థ లు, ప్రవాస భారతీయులతో సీఎం సమావేశాలు నిర్వహించనున్నారు. ఐటీ, ఆర్టిఫీషియల్ ఇంటెలి జెన్స్, మిగతా 2లో..



# ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

- అక్రమాల బట్టబయలుకు ఫాస్ట్‌ట్రాక్ విచారణ
- పేదల భూములు కాజేసిన వారిని వదిలిపెట్టం
- నిషేధిత జాబితాలో కొత్తగా అంగుళం భూమి కూడా చేర్చలేదు
- భూముల ధరల సవరణతో ఆదాయం 20శాతం వరకు పెరుగుదల
- త్వరలో అసైన్డ్ భూములపై సమగ్ర విధాన నిర్ణయం
- కేంద్రం నిధులు ఇవ్వకపోయినా ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లిస్తాం:
- మంత్రి పొంగులేటి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

ధరణి అక్రమాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ధరణి నుంచి భూభారతి వరకు లావాదేవీలపై విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. పేదల భూములను కాజేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. నిషేధిత జాబితాలో కొత్తగా అంగుళం భూమి కూడా చేర్చలేదన్నారు. మరోవైపు భూముల ధరల సవరణతో రిజిస్ట్రేషన్ల ఆదాయం 20 శాతం వరకు పెరిగిందని పొంగులేటి తెలిపారు. సచివాలయంలో ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని పేదల భూములు, ప్రభుత్వ భూములను అక్రమంగా కాజేసిన వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ధరణి నుంచి భూభారతి వరకు జరిగిన ప్రతి భూ లావాదేవీని ఫాస్ట్‌ట్రాక్ మిగతా 2లో..



# త్వరలో నామినేటెడ్ పోస్టులు

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

తెలంగాణలో నామినేటెడ్ పోస్టుల భర్తీ పక్రియ ప్రారంభమైందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సీఎం నిర్ణయాలకు అనుగుణంగా నియామకాలు జరుగుతాయన్నారు. ఆశావహులు తమ పేర్లను పీసీసీకి పంపాలని సూచించారు. గాంధీభవన్‌లో ఆయన విడియాతో మాట్లాడుతూ.. కార్పొరేషన్ ఛైర్మన్ల నియామకాలు త్వరలో చేపడతామన్నారు. వివిధ నామినేటెడ్ పోస్టుల భర్తీని దశలవారీగా పూర్తి చేస్తామని, సహకార సంఘాల పాలకవర్గాల పోస్టులను కూడా భర్తీ చేస్తామని పేర్కొన్నారు.

# డిజిటల్ బాటలో వ్యవసాయ మార్కెట్లు

- మార్కెట్ కమిటీల ఆటోమేషన్‌కు ఆదేశాలు..
- కొనుగోళ్లు, లావాదేవీలన్నీ డిజిటల్ విధానంలోనే
- సౌర విద్యుత్ వ్యవస్థలు, పత్తి కొనుగోళ్ల
- కోహెడ పండ్ల మార్కెట్ పనులు వేగవంతం చేయాలి
- అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనలు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖను పూర్తిస్థాయిలో డిజిటలీకరించి పారదర్శకంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దాలని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. మార్కెటింగ్ శాఖ పనితీరు, అభివృద్ధి కార్యక్రమాలు, పత్తి కొనుగోళ్ల సన్నద్ధత, మార్కెట్ యార్డుల అభివృద్ధిపై శనివారం నిర్వహించిన సవిక్ష సమావేశంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని 206 మార్కెట్ కమిటీలను పూర్తిస్థాయిలో ఆటోమేషన్ చేయాలని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన ప్రణాళికలు, టెండర్ పక్రియలను ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేసి,



సెప్టెంబర్ నుంచి అమలు ప్రారంభించాలని సూచించారు. ప్రతి మార్కెట్ యార్డులో సీసీ కెమెరాలు, ఎలక్ట్రానిక్ వెయింగ్ స్కేల్స్, గేట్ ఎంట్రీ,ఎగ్జిట్ వ్యవస్థలను ఒకే డిజిటల్ ఫ్లాట్ ఫారంపై అనుసంధానం చేయాలని ఆదేశించారు. రవాణా శాఖలో అమలవుతున్న నంబర్ ప్లేట్ స్కానింగ్ విధానాన్ని మార్కెట్ యార్డుల్లోనూ అమలు చేసి, మిగతా 2లో..

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 74
ఆదివారం
2 ఆగస్టు, 2026

## నల్ల చెరువుకు మహర్దశ

(మొదటి పేజీ తరువాయి)

ఎగువ ప్రాంతాల్లో నీటి నిల్వ, ముంపు సమస్యలు గణనీయంగా తగ్గాయి. పునరుద్ధరణలో భాగంగా 10 ఎకరాలకు పైగా ఆక్రమణలను తొలగించి, చెరువు విస్తీర్ణాన్ని దాదాపు 70 ఎకరాలకు పునరుద్ధరించారు. సుమారు రూ.20 కోట్ల వ్యయంతో హైడ్రా ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తోంది. చెరువు జల వ్యవస్థను బలోపేతం చేసేందుకు నాచారం చెరువు, పరిసర ప్రాంతాల నుంచి వరద నీరు చేరేలా రెండు ఇన్‌లెట్లను నిర్మించారు. అలాగే చెరువు పూర్తిగా నిండిన తర్వాత అదనపు నీరు మూసీ నదిలోకి సాఫీగా వెళ్లేలా ఆధునిక ఔట్‌లెట్‌ను ఏర్పాటు చేశారు. జల సంరక్షణతో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన ప్రదేశంగా తీర్చిదిద్దే లక్ష్యంతో వాకింగ్ ట్రాక్, బలమైన ప్రధాన కట్ట, చిన్నారుల ఆట స్థలం, ఓపెన్ జిమ్, పచ్చదనంతో కూడిన వినోద ప్రదేశాలను అభివృద్ధి చేస్తున్నారు. కుటుంబాలతో వచ్చి విశ్రాంతి తీసుకునే నగరంలోని ప్రధాన వినోద కేంద్రంగా ఉప్పల్ నల్లచెరువును తీర్చిదిద్దే పనులు కొనసాగుతున్నాయి. హైడ్రా తొలి దశలో అభివృద్ధి చేస్తున్న ప్రధాన చెరువుల్లో ఉప్పల్ నల్లచెరువు ఒకటి. ఇప్పటికే మడు చెరువులను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చిన హైడ్రా, ఉప్పల్ నల్లచెరువును కూడా త్వరలో హైదరాబాద్‌కు మరో కీలక జలవనరుగా, ఆకర్షణీయమైన పర్యాటక కేంద్రంగా మార్చేందుకు చర్యలు చేపడుతోంది.

## పెట్టుబడులే లక్ష్యం..

(మొదటి పేజీ తరువాయి)

డేటా సెంటర్లు, సెమి కండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ తయారీ, లైఫ్ సైన్సెస్, ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, ఏరో స్పేస్, డిఫెన్స్ తయారీ రంగాల్లో పెట్టుబడులను ఆక ర్షించడమే లక్ష్యంగా సీఎం టూర్ ఉండొచ్చని సమా చారం. అమెరికాలో చిప్ తయారీ, క్లౌడ్ కంప్యూ టింగ్, ఏఐ కంపెనీలతో, లండన్‌లో గ్లోబల్ ఫైనాన్షియల్ ఇన్వెస్టర్లు, విద్యా సంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపే అవకాశం ఉంది. అలాగే గతంలో విదేశీ పర్యటనల సంద ర్భంగా పలు అంతర్జాతీయ సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్న నేపథ్యంలో.. ఆయా కంపెనీల ప్రతినిధులతోనూ రేవంత్ భేటీ అయ్యే అవకాశాలున్నాయి. చట్టసభల్లోకి ప్రవేశించే వయసును 21కి తగ్గించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ అంశంపై తీర్మానం చేసేందుకు ఆగష్టు 17‘18 తేదీల్లో ఒక రోజు ప్రత్యేక అసెంబ్లీ సెషన్ నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్టు తెలిసింది. ఇక వర్షాకాల సమావేశాలను సెప్టెంబరు మడో వారంలో వారంపాటు నిర్వహించే అవకాశం ఉందని సమాచారం. ఆగస్టులో సీఎం విదేశీ పర్యటనకు ప్రాథమిక షెడ్యూల్ ఖరారైన నేపథ్యంలో.. సెప్టెంబరు రెండో వారం వరకు ఆయన తిరిగి రాష్ట్రానికి వస్తారని, మడో వారంలో అసెంబ్లీ సమావేశాలు ఉంటాయనే చర్చ సచివాలయంలో జరుగుతోంది.

## వరదలపై అప్రమత్తం

- తల్లిపాలపై రాష్ట్రవ్యాప్త అవగాహనకు మంత్రి సీతక్క పిలుపు
- మంగపేటలో వరద పరిస్థితుల పరిశీలన
- బాధితులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశం
- ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఉద్యమంలా నిర్వహించాలని సూచన

**హైదరాబాద్, ఆగస్టు 1 (వార్తా వేదిక సూర్య):**

గోదావరిలో వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలను వేగవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ఆదేశించారు. ములుగు జిల్లా మంగపేటలో గోదావరి వరద పరిస్థితులను, లోతట్టు ప్రాంతాలను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఐటీడీఏ పీఓతో కలిసి ఆమె పరిశీలించారు. మూడో ప్రమాద హెచ్చరిక స్థాయికి గోదావరి చేరువవుతున్నందున ప్రజలను అప్రమత్తం చేయాలని, వరద నీరు తగ్గే వరకు అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని సూచించారు. బ్యాక్‌వాటర్ ప్రభావంతో ముంపునకు గురయ్యే ప్రాంతాల నుంచి తరలించిన కుటుంబాలకు పునరావాస కేంద్రాల్లో ఆహారం, తాగునీరు, వైద్య సేవలు, పారిశుద్ధ్యం సహా అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని మంత్రి ఆదేశించారు. వరద బాధితులను పరామర్శించి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన ఆమె, ముంపు బాధితులకు శాశ్వత ప్రాతిపదికన ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ఇదే సందర్భంగా ఆగస్టు 1 నుంచి 7 వరకు నిర్వహించే ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. తల్లిపాలు ప్రతి శిశువుకు తొలి హక్కు, తొలి రోగనిరోధక టీకా వంటివని పేర్కొంటూ, పుట్టిన గంటలోపే తల్లిపాలను ప్రారంభించి తొలి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలే ఇవ్వాలని సూచించారు. అనంతరం వయస్సుకు తగిన అనుబంధ ఆహారంతో పాటు రెండేళ్ల వరకు తల్లిపాలను కొనసాగించాలని తెలిపారు.

# స్వర్ణాంధ్ర విజన్‌కు ఇదొక శుభదినం

(మొదటి పేజీ తరువాయి)




ప్రణామాలు చే స్తున్నా. 13 వేల మంది గిరిజన మహిళల నృత్యం అద్భుతంగా ఉంది. అభివృద్ధితో పాటు థింసా నృత్యంలోనూ సరికొత్త చరిత్ర సృష్టించారు. ఇది చంద్రబాబు విజన్‌కు మరో సాక్ష్యం’ అని పేర్కొన్నారు. విమానాశ్రయాన్ని ప్రారంభించి జాతికి అంకితం చేశారు. గిరిజన సంప్రదాయ నృత్యం థింసాను చూసి మధురానుభూతికి లోనయ్యా. అభివృద్ధిలో రికార్డులతో పాటు థింసా నృత్యం కూడా రికార్డు సృష్టించింది. ఒకేసారి 13వేల మంది గిరిజన మహిళల నృత్యం నిజంగా అద్భుతం. చంద్రబాబు విజన్‌కు హృదయపూర్వక అభినందనలు. భోగాపురం ఎయిర్ పోర్టు.. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త రన్‌వేగా పనిచేస్తుంది. ఈ ఎయిర్‌పోర్టు.. ఆంధ్రా యువత ఉజ్వల భవిష్యత్తుకు కొత్త లాంచ్‌పాడ్‌లా పనిచేస్తుంది. గతంలో ఎక్కడ విమానాశ్రయం నిర్మించినా ఒక్క కుటుంబం పేర్లే ఉండేవి. అయోధ్యలో ఎయిర్‌పోర్టుకు వాల్మీకి పేరు, పంజాబ్‌లో సంత్ రవిదాస్ పేరు పెట్టాం. భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాం. 2014కు ముందు మన దేశంలో 74 విమానాశ్రయాలే ఉండేవి. మేం వచ్చాక 12 ఏళ్లలో 166 విమానాశ్రయాలు వచ్చాయి. సామాన్యులకు కూడా విమాన ప్రయాణాన్ని చేరువ చేశాం. విమానం ఎక్కాలన్న పేద, మధ్యతరగతి కలలు సాకారం చేశాం. తమ ప్రాంతం నుంచే విమానం ఎక్కేలా కొత్త అనుభూతి తీసుకొస్తు?న్నాం. ఉడాన్ ద్వారా దేశ విమానయానరంగంలో పెనుమార్పులు వచ్చాయి.దేశంలో బ్లూ ఎకానమీ అభివృద్ధి చేస్తున్నాం. విశాఖపట్నం నుంచి కృష్ణపట్నం వరకు పాత పోర్టులు అభివృద్ధి చేస్తున్నాం. మలపేట, రామాయపట్నంలో కొత్త పోర్టులు నిర్మిస్తున్నాం. పోర్టుల అభివృద్ధితో పాటు హైవే ఎక్స్‌ప్రెస్‌లు సరి కొత్త వేగాన్ని అందిస్తున్నాయి. ఏపీలో రూ.లక్ష కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. ఈ రాష్ట్ర ప్రజలు ఎప్పుడూ భవిష్యత్తు వైపు చూస్తారు. సాఫ్ట్‌వేర్, ఐటీ సెక్టార్‌లో తెలుగువాళ్లకు మంచి పేరుంది. దేశ, విదేశాల్లో తెలుగువాళ్లు తమ సత్తా చాటుతున్నారు. ప్రతిభావంతులైన యువత సా మర్థ్యం దేశానికి ఉపయోగపడాలి. చంద్రబాబు సార థ్యంలో మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా ఏపీ మారుతోం ది. ప్రపంచంలో అనేక ప్రముఖ కంపెనీల పెట్టు బడులు రాష్ట్రానికి వస్తున్నాయి. ఏపీలో గ్రోత్ ఎకో సిస్టం నిర్మిస్తున్నాం. సెమికండక్టర్, డేటా సెంటర్ రంగాల్లో వేగంగా పనులు జరుగుతున్నాయి. కేం ద్రం.. నక్కపల్లిలో భారీ ఫార్మా కంపెనీ నిర్మిస్తోంది. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే డబుల్ స్పీడ్‌తో ఏపీ అభివృద్ధి‘ అని మోదీ తెలిపారు. అనంతరం పలు ప్రాజెక్టులకు ప్రధాని శ్రీకారం చుట్టారు. రూ.17,912 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. రూ.4,727 కోట్లతో భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మించారు. విశాఖపట్నం తర్లువాడలో సెమికండక్టర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. సెమికండక్టర్ ప్యాకేజింగ్, టెస్టింగ్ యనిట్ తొలిదశకు శ్రీకారం చుట్టారు. రూ.468 కోట్ల వ్యయంతో సెమికండక్టర్ ప్రాజెక్టును ప్రారంభించారు. కర్నూలు జిల్లాలో 4 రెన్యువబుల్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. రూ.5,550 కోట్ల వ్యయంతో పవర్‌గ్రిడ్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. కర్నూలు విండ్, సోలార్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థ ప్రారంభించారు. రూ.3,547 కోట్ల వ్యయంతో కర్నూలు ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టు, అనంతపురం, కర్నూలులో రూ.823 కోట్ల వ్యయంతో.. చేపట్టిన సోలార్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ పథకం ప్రారంభించారు. రూ.27 కోట్లతో పెంచలకోన‘ఎర్రపాడు హైలెవల్ బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. రూ.763 కోట్లతో ఖమ్మం‘దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్యాకేజీ‘4, రూ.933 కోట్లతో ఖమ్మం‘దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్యాకేజీ‘5 ప్రారంభించారు. రూ.160 కోట్లతో తాడిపత్రి 4 లేన్ బైపాస్ నిర్మాణానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్రమంత్రులు, రాష్ట్రమంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర కలలకు రెక్కలొచ్చాయ్

**విజయనగరం, ఆగస్టు1 (వార్త వేదిక సూర్య):**

భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభంతో ఉత్తరాంధ్ర కలలకు రెక్కలొచ్చాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు వ్యాఖ్యానించారు. కష్టాల్లో ఉన్న ఏపీకి ప్రధాని మోదీ ఆక్సిజన్ ఇచ్చారని కొనియాడారు. రాజధాని అమరావతికి నిధులు ఇచ్చి ప్రధాని అండగా నిలిచారని ఉద్ఘాటించారు. పోలవరం, రైల్వేజోన్, విశాఖ ఉక్కును మోదీ కాపాడారని ప్రశంసించారు. ఎయిర్‌పోర్ట్‌కు భూములు ఇచ్చిన రైతులకు పాదాభివందనాలు చేస్తున్నానని పేర్కొన్నారు. ఏపీని పునర్‌నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని.. చేస్తున్నామని స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టును ప్రధాని మోదీ ప్రారంభించిన కార్యక్రమంలో పాల్గొని సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఈ ప్రాంతానికి ఎర్రబస్సు కూడా రాదని కొందరు హేళన చేశారని సీఎం విమర్శించారు. అవహేళన చేసినవారు అడ్రస్ లేకుండా పోయారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఉత్తరాంధ్రలో సరికొత్త చరిత్రకు నాంది పలికామని ఉద్ఘాటించారు. గూగుల్, స్టీల్ కంపెనీలతోపాటు చాలా సంస్థలు వచ్చాయని వివరించారు. ఉత్తరాంధ్ర దశ, దిశ మారబోతున్నాయని వెల్లడించారు. రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని చూశామని పేర్కొన్నారు. ప్రధాని మోదీ సహకారంతో ఉత్తరాంధ్రలో 189 ప్రాజెక్టులకు పెట్టుబడులు రాబోతున్నాయని వివరించారు. ఉత్తరాంధ్రలో అన్నిరకాల వనరులు ఉన్నాయని వెల్లడించారు. ఉత్తరాంధ్ర నుంచి వలసలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. ఇక్కడికే ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చేలా చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. దేశాన్ని మోదీ 12 ఏళ్లుగా సమర్థంగా నడిపిస్తున్నారని సీఎం కొనియాడారు. దేశాన్ని డిజిటల్ ఇండియాగా మార్చే ఘనత మోదీదేనని ప్రశంసల వర్షం కురిపించారు. సౌరశక్తి, గ్రీన్ హైడ్రోజన్ ద్వారా కాలుష్యం తగ్గిస్తున్నారని తెలిపారు. దేశంలో తీవ్రవాదం, నక్సలిజం లేకుండా చేశారని చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం సుభిక్షంగా ఉందని వెల్లడించారు. మోదీ లాంటి నేతను తన రాజకీయ జీవితంలోనే చూడలేదని అన్నారు. నేషన్ ఫస్ట్ అనే ప్రధానిని తొలిసారి చూస్తున్నామని చెప్పారు. 2047లోగా ప్రపంచంలోనే నెంబర్‌వన్‌గా భారత్ ఉందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**దేశాన్ని వికసిత్ భారత్‌గా నడిపిస్తున్న మోడీ: పవన్ కళ్యాణ్**

140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సాకారం చేస్తున్నారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవంలో పవన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. భారత్‌ను ప్రగతి పథంలో వేగంగా నడిపిస్తున్న నేత ప్రధాని మోదీ అని తెలిపారు. దేశాన్ని మోదీ వికసిత్ భారత్ దిశగా నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్న నేత మోదీ అని కొనియాడారు. తనను దూషించినవారిని కూడా క్షమించే గుణం మోదీది అని చెప్పుకొచ్చారు. తెలుగుజాతి ఎవరికీ తలవంచదని అల్లూరి గర్జించారని డిప్యూటీ సీఎం అన్నారు. చంద్రబాబు మార్గదర్శకత్వంలో అగ్రగామిగా ఏపీ మారుతోందన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భోగాపురం ఎయిర్‌పోర్ట్ సరికొత్త అధ్యాయమని వెల్లడించారు. దేశ ప్రగతికి మౌలిక వసతుల కల్పనే కీలకమని ప్రధాని మోదీకి తెలుసన్నారు. రైల్వే జోన్ ఇచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. దేశ ప్రగతికి మౌలిక వసతుల కల్పనే కీలకమని ప్రధానికి తెలుసు. అందుకే.. రైల్వే జోన్ ఇచ్చి ఇక్కడి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చారు. ఈ దేశాన్ని వికసిత్ భారత్ దిశగా నడిపిస్తున్నారు. కష్టపడి పనిచేస్తున్న ప్రధానికి చాలా అవమానాలు ఎదురయ్యాయి. దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలంటే ఎంత కష్టమో ఆలోచించాలి.

**ఉత్తరాంధ్ర అభివృద్ధికి సింహద్వారం.. భోగాపురం: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**

ఒకప్పుడు అవకాశాల కోసం ప్రపంచం వైపు ఉత్తరాంధ్ర చూసేదని.. ఇప్పుడు ప్రపంచం మనవైపు చూసేలా భోగాపురం విమానాశ్రయం చేసిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం నాడు ప్రధాని మోదీ చేతుల విదుగా జరిగిన భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లతో పాటుగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. తొలుత విమానాశ్రయానికి చేరుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రితో కలిసి ప్రధాని మోదీకి స్వాగతం పలికారు. విమానాశ్రయం పరిసరాలను, టెర్మినల్ భవనాన్ని చూపించి.. అందులోని విశేషాలను వివరించారు. అతిధుల ప్రసంగాల అనంతరం వేదికపై నుండే భోగాపురంతో పాటు 18వేల కోట్ల నిధులతో వివిధ ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన లను చేశారు.

**ఎర్రబస్సు రాదన్న చోటకు ఎయిర్ బస్సు వచ్చింది: మంత్రి లోకేష్**

‘కొందరు ఎర్రబస్సు రాని ఊరికి విమానాశ్రయం అవసరమా అని అన్నారు. ఉత్తరాంధ్రను తక్కువగా అంచనా వేసి ఇక్కడి ప్రజలను అవమానించిన వాళ్లకి ఈరోజు దిమ్మ తిరిగే సమాధానమే అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం. ఎర్రబస్సు రాదు అన్న చోటకి ఎయిర్ పోర్ట్ వచ్చింది. ఎర్రబస్సు రాదు అన్నచోటకి ఎయిర్ బస్ వచ్చింది. ఎర్రబస్సు రాదు అన్న చోటకి ఏకంగా మన నమో వచ్చారు. ఇదీ ఉత్తరాంధ్ర దెబ్బ? అర్థమైందా రాజా..‘ అంటూ రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉత్తేజభరితంగా ప్రసంగించారు. ఉత్తరాంధ్ర కలలకు రెక్కలిచ్చిన నమో ఎయిర్ పోర్టు ఆవరణలో ఏర్పాటుచేసిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... స్వాతంత్యం కోసం పోరాడిన మహావీరుడు అల్లూరి సీతా రామరాజు గారు నడయాడిన గొప్ప నేల ఉత్తరాంధ్ర. ఈ రోజు నుంచి ఈ నేల చరిత్ర, పౌరుషం గురించి ప్రపంచం మొత్తం మాట్లాడుతుంది. ఈ రోజు కేవలం ఒక ఎయిర్ పోర్ట్ ప్రారంభం మాత్రమే కాదు. మన నమో గారి వికసిత్ భారత్, మన సీబీఎన్ గారి విజన్ కలిసిన రోజు. ఉత్తరాంధ్ర భవిష్యత్తు మారే రోజు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో దూసుకెళ్లే రోజు. ఈనేలపై స్వాతంత్యం కోసం పోరాడింది అల్లూరి సీతారామ రాజు గారు అయితే ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు ఇచ్చింది మన నమో. రైతుల త్యాగం, కార్మిక కష్టం, మన సీబీఎన్ విజన్‌కు ప్రతిరూపం ఈ విమానాశ్ర యం. అల్లూరి సీతా రామరాజు గారికి ఉన్న పట్టుద ల, పౌరుషం, దేశ భక్తి నాకు మన నమోలో కనిపి స్తుంది. నమో అంటే ధైర్యం, నమో అంటే విశ్వాసం, నమో అంటే సురక్షిత భారత్. నమో అంటే శత్రువు గుండెల్లో భయం, అభివృద్ధి, పేదల సంక్షేమం, భవిష్యత్తుకు భరోసా కోరుకునే వారికి ఒకే ఒక సమాధానం నమో.

# పత్రికా స్వేచ్ఛపై కేటీఆర్ ఆందోళన

**హైదరాబాద్, ఆగస్టు1 (వార్తా వేదిక సూర్య):**



దేశంలో పత్రికా స్వేచ్ఛ క్రమంగా హరించబడుతోందని, నిజాలు చెప్పేవారిని జైళ్లకు పంపే పరిస్థితులు నెలకొన్నాయని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నవతెలంగాణ 11వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన “రాజ్యాంగం—ప్రజాస్వామ్యం—పత్రికా స్వేచ్ఛ” అంశంపై సెమినార్‌లో పాల్గొన్న ఆయన, మీడియా స్వేచ్ఛ, సోషల్ మీడియా ప్రభావం, యువత పాత్ర, హేట్ స్పీచ్ బిల్లు తదితర అంశాలపై మాట్లాడారు. నవతెలంగాణ 11 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యాజమాన్యం, సంపాదక వర్గం, జర్నలిస్టులు, ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని అన్నారు. వచ్చే 2029 ఎన్నికల నాటికి దేశంలో 50 శాతానికి పైగా ఓటర్లు జెన్‌జీ, యువతేనని, దేశ భవిష్యత్తును నిర్ణయించేది వారేనని కేటీఆర్ పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మీడియా, రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు కూడా మారాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం యువత సంప్రదాయ మీడియా కంటే సోషల్ మీడియాపైనే ఎక్కువగా ఆధారపడుతోందని, సోషల్ మీడియా లేకపోతే అనేక ప్రజా సమస్యలు వెలుగులోకి వచ్చేవి కావని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో యువత చేపట్టిన ఆందోళనలు కొత్త తరానికి సమాజంపై ఉన్న నిబద్ధతను చాటాయని అన్నారు. దేశంలోని ప్రధాన మీడియా సంస్థలు స్వతంత్రంగా వార్తలు అందించే పరిస్థితి లేదని విమర్శించిన కేటీఆర్, కేంద్రమంత్రి కుమారుడిపై వచ్చిన లైంగిక దాడి ఆరోపణలు, లగచర్ల ఘటన, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అంశాలను ప్రధాన మీడియా పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వం హేట్ స్పీచ్ బిల్లు తీసుకురావడానికి ముందు అధికారంలో ఉన్నవారే విద్వేషపూరిత ప్రసంగాలు మానాలని సూచించారు. ఒక రీట్వీట్ చేసిన వ్యక్తిని జైలుకు పంపడం వంటి చర్యలు ప్రజాస్వామ్యానికి మంచివి కావని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌తో పాటు ప్రధాన మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలపై కూడా సమానంగా ఫ్యాక్ట్‌చెక్ జరగాలని కేటీఆర్ అన్నారు. ప్రగతి భవన్‌లో 152 బెడ్‌రూమ్‌లు ఉన్నాయనే ప్రచారం, కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయంపై వచ్చిన ఆరోపణలు, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలను ఉదాహరణగా ప్రస్తావించారు. మంచి జరిగితే మంచిగా, తప్పు జరిగితే తప్పుగా నిర్భయంగా రాయగలిగినప్పుడే మీడియా ప్రజాస్వామ్యానికి బలంగా నిలుస్తుందని పేర్కొంటూ, నవతెలంగాణ ప్రజా సమస్యలపై మరింత పరిశోధనాత్మక కథనాలు, ఫ్యాక్ట్‌చెకింగ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని ఆకాంక్షించారు.

## ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి)

విధానంలో విచారిస్తున్నామని, అక్రమాలకు పాల్పడిన వారెవరైనా చట్టం ముందు నిలబెట్టడం ఖాయమని హెచ్చరించారు. ధరణి పోర్టల్‌ను అడ్డుగా చేసుకుని భారీ స్థాయిలో భూ అక్రమాలు, అక్రమ మ్యుటేషన్లు, ప్రభుత్వ భూముల బదిలీలు జరిగాయని అన్నారు. ప్రస్తుతం ప్రతి వ్యవహారాన్ని ఆధారాలతో సహా పరిశీలిస్తున్నామని, నిజాలను ప్రజల ముందుంచుతామని తెలిపారు. అంతేగాక ఎవరి హయాంలో ఎంత భూమి నిషేధిత జాబితాలో చేరిందో తేలుస్తామన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పుడు నిషేధిత జాబితాలో ఎంత భూమి ఉంది? ఆ భూములను ఎవరు, ఎప్పుడు, ఏ కారణాలతో చేర్చారు? తర్వాత ఎందుకు తొలగించారు? అనే ప్రతి అంశంపై సమగ్ర విచారణ జరుగుతోందన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కూడా అదే స్థాయిలో పరిశీలిస్తున్నామని స్పష్టం చేశారు.కొత్తగా ఒక్క సెంటు భూమి కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా అంగుళం భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదని మంత్రి స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు ధరణి పోర్టల్‌లో ఉన్న జాబితానే కోర్టుకు సమర్పించామని, వివాదాలు లేని ప్రైవేట్ ఆస్తులు లేదా ప్లాట్లను ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం పూర్తిగా అసత్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ప్రభుత్వం రీసర్వే చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే 276 గ్రామాల్లో సర్వే పూర్తైందని, ప్రతి సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయిస్తామని చెప్పారు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, కేవలం రెండు శాతం మాత్రమే అభ్యంతరాలు వచ్చాయని వివరించారు. రాష్ట్రంలో సుమారు 85 వేల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయని, వాటి విషయంలో సమగ్ర విధాన నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. పట్టణ, గ్రావిణ ప్రాంతాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని కోణాల్లో ప్రభుత్వం చర్చిస్తోందని తెలిపారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని, ఎవరికీ అనుకూలంగా లేదా వ్యతిరేకంగా వ్యవహరించే ప్రశ్నే లేదని మంత్రి స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారమే ప్రతి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## డిజిటల్ బాటలో వ్యవసాయ మార్కెట్లు

(మొదటి పేజీ తరువాయి)

వాహనాల ప్రవేశం, నిష్క్రమణ, తూకం, కొనుగోలు లావాదేవీలన్నీ డిజిటల్ రూపంలో నమోదు అయ్యేలా సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేయాలని సూచించారు. ఇకపై మార్కెటింగ్ శాఖలో జరిగే అన్ని కొనుగోళ్లు పూర్తిగా డిజిటల్ విధానంలోనే నిర్వహించాలని స్పష్టం చేశారు. రానున్న పత్తి కొనుగోలు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ముందస్తు సన్నద్ధత అవసరమని మంత్రి పేర్కొన్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ), జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు, సంబంధిత అధికారులతో ఆగస్టు తొలి లేదా రెండో వారంలో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. గతంలో గుర్తించిన లోపాలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) ప్రయోజనం పూర్తిగా రైతులకే అందేలా చూడాలని సూచించారు. అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలోని అన్ని మార్కెట్ యార్డులు, గోదాముల్లో సౌర విద్యుత్ వ్యవస్థల ఏర్పాటును అత్యంత ప్రాధాన్యంగా చేపట్టాలని మంత్రి ఆదేశించారు. వచ్చే నెలలోగా ఫీజిబిలిటీ నివేదికలు సేకరించి, సెప్టెంబర్‌లో పనులు ప్రారంభించి నవంబర్ నాటికి అన్ని మార్కెట్ యార్డులు, గోదాముల్లో సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు.

## నల్గొండ అభివృద్ధికి వరాల జల్లు

- గ్రామాల పర్యటనలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీలు
- సబ్‌స్టేషన్లు, రోడ్లు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సంఘాలకు భారీ రుణాలు
- 2028 నాటికి ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు లక్ష్యం

**హైదరాబాద్, ఆగస్టు 1 (వార్తా వేదిక సూర్య):**

గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. నల్గొండ, తిప్పర్తి మండలాల్లోని చిన్నసూరారం, పెద్దసూరారం, చందనపల్లి, పజ్జూరు, ఎర్రగడ్డలగూడెం, సోమోరిగూడెం, ఇండ్లూరు తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించిన మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, గ్రామస్తులతో సమావేశమై సమస్యలను తెలుసుకున్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రజలంతా కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిస్తూ, ఇకపై ప్రతి వారం ఒకరోజు గ్రామాల్లో పర్యటించి సమస్యలను నేరుగా పరిష్కరిస్తానని ప్రకటించారు. ఈ సందర్భంగా పి.ఆర్.ఆర్. గ్రాంట్‌తో రూ.1.35 కోట్ల వ్యయంతో నిర్మించిన చిన్నసూరారం—పావురాలగూడెం సీసీ రోడ్డును ప్రారంభించిన మంత్రి, చందనపల్లి—పజ్జూరు—ఇండ్లూరు రోడ్డు పనులను పరిశీలించారు. పెద్దసూరారం గ్రామానికి కొత్త సబ్‌స్టేషన్ మంజూరు చేసి సెప్టెంబరులో శంకుస్థాపన చేసి నాలుగు నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. పజ్జూరు—ఎర్రగడ్డలగూడెం మధ్య రూ.30 కోట్లతో 132 కేవీ సబ్‌స్టేషన్, 8 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఎర్రగడ్డలగూడెంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేయగా, ఇండ్లూరులో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.20 వేల కోట్లతో ఆర్‌అండ్‌బీ రోడ్లు, మరో రూ.13 వేల కోట్లతో ప్రధాన రహదారుల నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. మహిళా సంఘాల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్న మంత్రి, చిన్నసూరారం మహిళా సంఘాలకు రూ.3 కోట్లు, పెద్దసూరారానికి రూ.2.50 కోట్లు, చందనపల్లికి రూ.1.50 కోట్ల రుణాల చెక్కులను ఆగస్టు 15న అందజేస్తామని తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో రైస్‌మిల్లులు, గోదాములు, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. చిన్నసూరారం—పెద్దసూరారం మధ్య రైస్‌మిల్ లేదా వేర్‌హౌస్ ఏర్పాటు చేసేందుకు స్థలం గుర్తించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన మంత్రి, గుడిసెలు లేని తెలంగాణ లక్ష్యంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 3.25 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ జరుగుతోందని వెల్లడించారు. చందనపల్లి గ్రామంలో డంపింగ్‌యార్డు సమస్యను త్వరలో పరిష్కరిస్తామని, గ్రామాల్లో కంప్యూటర్ విద్యను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ప్రతి గ్రామానికి సబ్‌స్టేషన్ ఏర్పాటు లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. పజ్జూరు, ఎర్రగడ్డలగూడెం గ్రామాల్లో స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి నిధుల కొరత లేదని స్పష్టం చేశారు.



# రంగారెడ్డి



## మల్కాజిగిరి సీఐ శ్రీరామ్ విజయ్‌కు పెరిక సంఘం ఘన సన్మానం

సికింద్రాబాద్, ఆగస్టు 01(వార్త వేదిక సూర్య)

మల్కాజిగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (సిఐ) శ్రీరామ్ విజయ్ ను మల్కాజిగిరి నియోజకవర్గ పెరిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా, మర్యాదపూర్వకంగా సన్మానించింది. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలను కొనియాడుతూ సంఘం తరఫున శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ, పెరిక సమాజానికి చెందిన శ్రీరామ్ విజయ్ నిజాయితీ, క్రమశిక్షణ, సేవా దృక్పథంతో పోలీసు శాఖలో విశేష గుర్తింపు పొందడం గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించి, ప్రజలకు మరింత ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి నియోజకవర్గ పెరిక సంఘం అధ్యక్షులు దిడ్డి రాజు, రంగారెడ్డి జిల్లా పెరిక సంఘం అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు(ఆర్.వి) గొర్ల రాజు, తోట రాజేష్, దిడ్డి రమేష్, దిడ్డి నారాయణ, మైదంశెట్టి శ్రీనివాస్, సింగతి శశిధర్, సింగతి ప్రదీప్, పి.ఎస్. స్వామి, సందా సురేష్, పోతరాజు వీరయ్య, పోతరాజు సంజీవ్, బొల్ల నరేష్, బొల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ గడువు ఆగస్టు 10 వరకు పొడిగింపు

**-అదనపు సమయాన్ని నాణ్యత పెంపునకు వినియోగించాలి: భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్**

**- రంగారెడ్డి జిల్లా అధికారులతో సమీక్ష**

**- క్షేత్రస్థాయిలో ఎస్ఐఆర్**

రాజేంద్రనగర్, ఆగస్టు 01 ( వార్త వేదిక సూర్య ) :




ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి ఆగస్టు 10 వరకు గడువు పొడిగించిన నేపథ్యంలో, లభించిన అదనపు సమయాన్ని పూర్తిగా నాణ్యత పెంపునకు వినియోగించాలని భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న నవీన్ కుమార్‌కు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి స్వాగతం పలికారు. సమావేశంలో ఎస్ఐఆర్ అమలు తీరు, డిజిటలైజేషన్ పురోగతి, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, ఓటరు నమోదు ప్రక్రియపై సమగ్రంగా సమీక్షించారు. ఇప్పటివరకు జిల్లా అధికారులు, ఎన్నికల సిబ్బంది చేసిన కృషిని అభినందించిన నవీన్ కుమార్, ఇప్పటికే డిజిటలైజ్ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను బూత్ లెవల్ అధికారులు మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు, ఫోటోలు, పత్రాల అప్‌లోడ్‌లో ఎలాంటి లోపాలు లేకుండా నిర్ధారించాలని సూచించారు. ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నాణ్యతను ధృవీకరించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని, ప్రభుత్వ భవనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రైవేట్ భవనాలను వినియోగించాలని స్పష్టం చేశారు. మరణించిన, చిరునామా మార్చుకున్న లేదా గుర్తించలేని ఓటర్ల వివరాలను కుటుంబ సభ్యులు, స్థానిక సమాచారం ఆధారంగా మరోసారి ధృవీకరించాలని సూచించారు. ఓటర్ల జాబితాలో పేర్లు గుర్తించడం, బీఎల్‌వోలు అందుబాటులో లేకపోవడం వంటి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో, ప్రజలకు పూర్తి సహకారం అందించి అవసరమైన దరఖాస్తులు స్వీకరించాలని బీఎల్‌వోలకు సూచించారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం 3,501 పోలింగ్ కేంద్రాలు, 36,99,743 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం 63.53 శాతం మ్యాపింగ్ పూర్తి అయ్యిందని, మిగిలిన ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో పెండింగ్ మ్యాపింగ్, డూప్లికేట్, అనామలీ కేసులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. రాజకీయ పార్టీలతో విస్తృత సమావేశాలు నిర్వహించి అపోహలను తొలగించామని, బీఎల్‌వోలు, బీఎల్ఏలతో కలిసి పెండింగ్ కేసులను సంయుక్తంగా ధృవీకరిస్తామని తెలిపారు. ఆగస్టు 10 వరకు పొడిగించిన గడువును పూర్తిగా వినియోగించి ప్రతి అర్హుడైన ఓటరు వివరాలు ఖచ్చితంగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

సమీక్ష అనంతరం భారత ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్ కొంగర, బొంగులూరు, ఎల్‌బీ నగర్ ప్రాంతాల్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి బీఎల్‌వోలతో మాట్లాడి నిర్వహణ తీరును సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు కె. కిరణ్మయి, చంద్రారెడ్డి, జోనల్ కమిషనర్లు, ఈఆర్‌వోలు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జంగంమెట్ శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో తొలి బోనం, అన్నదాన మహోత్సవం

**- భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలి: పర్వతాల రాజేందర్**



రాజేంద్రనగర్ ఆగస్టు 01 ( వార్త వేదిక సూర్య ) :

జంగంమెట్‌లోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో అమ్మవారికి తొలి బోనం సమర్పణతో పాటు అన్నదాన మహోత్సవాన్ని ఈ ఏడాది కూడా భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి, రాష్ట్ర కాంగ్రెస్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పర్వతాల రాజేందర్ తెలిపారు. ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈసారి కూడా అమ్మవారికి తొలి బోనం సమర్పించిన అనంతరం వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంతాల ప్రజలు, మహిళలు, యువత, భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. శ్రావణ మాసంలో జరిగే ఈ ఆధ్యాత్మిక వేడుక భక్తి, ఐక్యత, సేవాభావానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆలయానికి విచ్చేసే భక్తుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని, కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ, భక్తులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి తొలి బోనం, అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని పర్వతాల రాజేందర్ పిలుపునిచ్చారు.

# యువత మేల్కొండి.. ఓటు డిజిటలైజేషన్‌కు సహకరించండి

**బీఆర్ఎస్ నాయకుల పిలుపు**

రాజేంద్రనగర్, ఆగస్టు 01 ( వార్త వేదిక సూర్య ) :



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు మాత్రమే కాకుండా బాధ్యత కూడా అని, యువత తప్పనిసరిగా ఓటు డిజిటలైజేషన్ ప్రక్రియలో పాల్గొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలతో సాధించిన ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొంటూ, ఓటు డిజిటలైజేషన్ ప్రక్రియకు స్పందించని వారు భవిష్యత్తులో ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉందని వారు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా డిజిటలైజేషన్ ప్రక్రియ గడువును ఆగస్టు 10 వరకు పొడిగించడం ప్రజలకు కల్పించిన మంచి అవకాశమని తెలిపారు. శనివారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఓటర్ జాబితా సవరణ సహాయ శిబిరంలో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఎన్యుమరేషన్ ఫారం ఏ బూత్ లెవల్ అధికారి (బీఎల్ఓ) వద్ద లభిస్తుందో వివరించడంతో పాటు, 2002 నాటి తమ లేదా కుటుంబ సభ్యుల ఓటరు వివరాలను గుర్తించి, ఎన్యుమరేషన్ దరఖాస్తు ఫారం నింపి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు అవసరమైన సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మణికొండ, నెక్నంపూర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు గుట్టమీద నరేందర్, అందే లక్ష్మణ్ రావు, షేక్ ఆరిఫ్, భాను చందర్ తదితరులు పాల్గొని ప్రజలను ఓటు డిజిటలైజేషన్ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని కోరారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అగ్రి బీఎస్సీ సీట్లు రెట్టింపు

**ఈ ఏడాది 2 వేల ప్రవేశాలు**

**- ప్రత్యేక కోటా ఫీజుల్లో భారీ తగ్గింపు**

**- ఆగస్టు 12 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులకు అవకాశం**



రాజేంద్రనగర్, ఆగస్టు 01 ( వార్త వేదిక సూర్య ) :

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం (పీజేటీఏయూ) పరిధిలోని 13 కళాశాలల్లో 2026--27 విద్యా సంవత్సరానికి బీఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్‌తో పాటు ఇతర డిగ్రీ కోర్సుల ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోందని ఉపకులపతి అల్దాస్ జానయ్య తెలిపారు. తెలంగాణ ఈఏపీసెట్--2026లో అర్హత సాధించిన అభ్యర్థులు ఆగస్టు 11 వరకు దరఖాస్తు రుసుము చెల్లించి, ఆగస్టు 12లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన రెండేళ్లలో కొత్త కళాశాలల ఏర్పాటు, సీట్ల పెంపు, ఫీజుల తగ్గింపుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. 2023--24లో 1,012 ఉన్న బీఎస్సీ (ఆనర్స్) అగ్రికల్చర్ సీట్లు 2026--27 నాటికి సుమారు 2,000కు పెరిగాయని వెల్లడించారు. కొడంగల్, హుజూర్‌నగర్, డిచ్‌పల్లి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కొత్త వ్యవసాయ కళాశాలల్లో ఈ ఏడాది నుంచి ఒక్కో కళాశాలలో 120 సీట్లు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ప్రత్యేక కోటా ఫీజులను కూడా గణనీయంగా తగ్గించినట్లు తెలిపారు. గతంలో ఒకేసారి భారీ మొత్తంతో పాటు వార్షిక ఫీజు చెల్లించాల్సి ఉండగా, ప్రస్తుతం ఒక్కో సెమిస్టర్‌కు రూ.75 వేలుగా నిర్ణయించినట్లు వెల్లడించారు. ఎన్ఆర్ఐ కోటా ఫీజులను కూడా తగ్గించి ఒక్కో సెమిస్టర్‌కు రూ.1.35 లక్షలకు పరిమితం చేసినట్లు వివరించారు. దేశంలోని సుమారు 80 వ్యవసాయ విశ్వవిద్యాల యాల్లో పీజేటీఏయూ 2026లో 19వ ర్యాంకు సాధించిందని తెలిపారు. విశ్వవిద్యాలయం, దాని పరిధిలోని కళాశాలలు, కోర్సులకు ఐసీఏఆర్ అక్రిడేషన్‌తో పాటు యూజీసీ విద్యా ప్రమాణాలు ఉన్నాయని చెప్పారు. కొత్తగా ఏర్పాటు చేసిన కళాశాలలకు తొలి ఐదేళ్లు అక్రిడేషన్ మినహాయింపు ఉంటుం దని వివరించారు. గత రెండేళ్లలో అన్ని కళాశాలలు, పరిశోధన కేంద్రాల్లో కృత్రిమ మేధస్సు ఆధారిత ఆధునిక ప్రయోగశాలలు, మౌలిక వసతులు ఏర్పాటు చేసి, ఆధునిక వ్యవసాయ సాంకేతిక అంశాలను సిలబస్‌లో చేర్చామని ఉపకులపతి అల్దాస్ జానయ్య తెలిపారు. దీంతో విద్యార్థులకు మెరుగైన నైపుణ్యాలు, ఆకర్షణీయమైన ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

# మధ్యతరగతి బతుకులపై ప్రశ్నల వర్షం కురిపించిన "ఎవరిపై చేద్దాం యుద్ధం" కవిత

**సామాజిక చైతన్యానికి పిలుపునిచ్చిన రచయిత జిల్లేపల్లి ఉపేందర్**



రాజేంద్రనగర్, ఆగస్టు 01 ( వార్త వేదిక సూర్య ) :

నేటి సమాజంలో మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న ఆర్థిక, సామాజిక ఇబ్బందులను ప్రతిబింబిస్తూ రచయిత జిల్లేపల్లి ఉపేందర్ రచించిన "ఎవరిపై చేద్దాం యుద్ధం" కవిత ప్రజల్లో ఆలోచన రేకెత్తిస్తోంది. పాలకులు మారుతున్నా ప్రజల జీవితాల్లో ఆశించిన మార్పు కనిపించడం లేదని, నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం, ఉపాధి అవకాశాలు తగ్గడం, విద్యా--వైద్య ఖర్చులు భరించలేని స్థాయికి చేరుకోవడం వల్ల మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని కవితలో ప్రస్తావించారు. కష్టపడి పనిచేసే వ్యక్తి శ్రమకు తగిన గుర్తింపు లభించక పోవడం, అక్రమాలకు పాల్పడే వారు సుఖవంతమైన జీవితాలు గడపడం, విద్య, భూములు, ప్రజల నమ్మకం, పేదల జీవనోపాధి వరకు దోపిడీకి గురవుతున్న పరిస్థితులను రచయిత ప్రశ్నించారు."ఎక్కడ సమాన న్యాయం? ఇక ఎక్కడ సమసమాజం?" అనే ప్రశ్నల ద్వారా సమాజంలో విలువలు, నైతికత, ప్రజాస్వామ్య బాధ్యతలపై చర్చ జరగాల్సిన అవసరాన్ని కవిత గుర్తు చేస్తోంది. సమాజంలో మార్పు రావాలంటే ప్రతి పౌరుడు చైతన్య వంతుడై అన్యాయాన్ని ప్రశ్నించాలని, నిజాయితీ, సమానత్వం, సామాజిక న్యాయం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని రచయిత పిలుపునిచ్చారు. ఈ కవిత నేటి సమాజానికి అద్దం పట్టే సందేశాత్మక రచనగా పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఎవరిపై చేద్దాం యుద్ధం... ఇంకా ఎవరిపై చేద్దాం...

పాలించేవాడు మనవాడే... పంచేవాడు మనవాడే...అయినా మారని గతులు... మధ్యతరగతి జీవితాలు...కొనబోతే కొండెక్కే ధరలు... కడుపేమో పస్తుండే...కష్టపడే వాడు కష్టపడుతూనే ఉండే...దోచుకునే వాడు దొరై తిరుగుతుండే...విద్య చోరీ... జమీను చోరీ... నమ్మకం చోరీ... బక్కపల్చని వాని బ్రతుకే చోరీ...ఎక్కడ సమాన న్యాయం? ఇక ఎక్కడ సమ సమాజం?"ఈ రచన ద్వారా సమాజంలో నెలకొన్న అసమానతలు, మధ్యతరగతి వర్గం ఎదుర్కొంటున్న కష్టాలను రచయిత జిల్లేపల్లి ఉపేందర్ హృదయానికి హత్తుకునే రీతిలో ఆవిష్కరించి, ప్రజల్లో చైతన్యం కలిగించే ప్రయత్నం చేశారు.



## బోనాల సందర్భంగా బుద్వేల్ పోచమ్మ ఆలయం వద్ద సీసీ రోడ్డు నిర్మాణం

రాజేంద్రనగర్, ఆగస్టు 01 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బుద్వేల్ రైల్వే స్టేషన్ సమీపంలోని పోచమ్మ ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం బోనాల పండుగ సందర్భంగా శాసనసభ్యుడు ప్రకాశ్ గౌడ్ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు శనివారం పూర్తి చేశారు. ప్రతి ఏడాది బోనాల సందర్భంగా ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తుండటంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ఈ రహదారి నిర్మాణాన్ని చేపట్టారు. సీసీ రోడ్డు నిర్మాణంతో భక్తులకు మెరుగైన సౌకర్యం కలగడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## బేగంపేట్ పీజీ కళాశాలలో ఘనంగా బోనాల వేడుకలు


సికింద్రాబాద్, ఆగస్టు 01(వార్త వేదిక సూర్య)



బేగంపేట్ పీజీ కళాశాలలో ఉస్మానియా పీజీ, డిగ్రీ విద్యార్థులు నిర్వహించిన బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువత (జెన్ జెడ్)కు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల విశిష్టతతో పాటు దేశభక్తి విలువలను తెలియజేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులతో కలిసి కళాశాల ప్రహరీలోని ఎల్లమ్మ ఆలయంలో బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ బోనాల సందర్భంగా పజ్జన్నకు శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్

సికింద్రాబాద్, ఆగస్టు 01(వార్త వేదిక సూర్య)



సికింద్రాబాద్ బోనాల మహోత్సవం సందర్భంగా బౌద్ధనగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ మర్యాదపూర్వకంగా మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ నివాసానికి చేరుకుని బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మంద జగన్ మాట్లాడుతూ...అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చింతకింది మల్లేష్, రాజేష్, శీలం సాయి యాదవ్, కొండా కిషోర్, పంపరి క్రాంతి, యాద క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## జేబీఐఈటీలో ఘనంగా 15వ పట్టభద్రుల దినోత్సవం

మొయినాబాద్ మున్సిపాలిటీ ఆగస్టు 01 ( వార్తా వేదిక సూర్య )






జేఎన్ టి యు హెచ్ శాశ్వత అనుబంధం, యూజీసీ స్వయంప్రతిపత్తి కలిగిన "జె.బి. ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (జేబీఐఈటీ)లో 15వ పట్టభద్రుల దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీటెక్, ఎంటెక్, ఎంబీఏ కోర్సులను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు.... జేబీ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి లిశ్రీ జె.వి. కృష్ణారావులి వార్షిక నివేదికను సమర్పిస్తూ, విద్యా ప్రమాణాల పెంపు, ఆధునిక మౌలిక సదుపాయాలు, అధ్యాపకుల నైపుణ్యాభివృద్ధి, పరిశోధన, విద్యార్థుల ప్లేస్మెంట్లు, పరిశ్రమలతో భాగస్వామ్యం వంటి రంగాల్లో కళాశాల సాధించిన ప్రగతిని వివరించారు. నాణ్యమైన, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన విద్య అందించేందుకు జేబీఐఈటీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేపీ మోర్గాన్ చేజ్ అండ్ కో.లి వైస్ ప్రెసిడెంట్ లిశ్రీ మారియో డేవిడ్", లిలిడైపుకు ఇంట్రాలాజిస్టిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ శ్రీ శ్రీనివాస్ గారిమెళ హాజరయ్యారు.

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన శ్రీ మారియో డేవిడ్, మారుతున్న ప్రపంచ అవసరాలకు అనుగుణంగా నాయకత్వ లక్షణాలు, వృత్తిపరమైన నిబద్ధత, సృజనాత్మక ఆలోచనలను పెంపొందించుకోవాలని సూచించారు. శ్రీనివాస్ గారిమెళ్ల మాట్లాడుతూ, యువత వినూత్న ఆలోచనలతో అవకాశాలను సృష్టించుకోవాలని, పరిశ్రమల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని, నైపుణ్యాలను పెంపొందించుకుంటూ వృత్తిపరంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథి అమిత్ కుమార్ చతుర్వేది మాట్లాడుతూ, దేశ భద్రతకు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించాలని చేస్తున్న కృషిని గుర్తుచేశారు.

# ప్రతి ఒక్కరూ చేనేత దుస్తులతో పాల్గొనాలి: డా.చిక్కా దేవదాసు

సికింద్రాబాద్, ఆగస్టు 01(వార్త వేదిక సూర్య)

జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 7న చార్మినార్ నుంచి చౌమహల్లా ప్యాలెస్ వరకు 'హెరిటేజ్ హ్యాండ్లూమ్ వాక్' నిర్వహిస్తున్నట్లు చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డా. చిక్కా దేవదాసు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా చేనేత వారోత్సవాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ అధికారులు, ప్రముఖులు, చేనేత కళాకారులు, చేనేత ప్రేమికులు పాల్గొనే ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించి హాజరై భారతీయ చేనేతకు మద్దతు తెలపాలని కోరారు. అనంతరం జాతీయ చేనేత దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డా. చిక్కా దేవదాసు. కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు బండారి లక్ష్మి, సెక్రటరీ కొండబత్తిని కృష్ణ సంతోషి, వై. శ్రీదేవి, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 74
ఆదివారం
02 ఆగస్టు 2026

# ఘనంగా గీతం 17వ స్నాతకోత్సవం

**- 1990 మంది విద్యార్థులకు పట్టాల ప్రదానం**

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ దర్శకుడు రాజమౌళి**




సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ఆగస్టు 1:

హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం తన 17వ స్నాతకోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన 1990 మంది విద్యార్థులకు (1532 మంది అండర్ గ్రాడ్యుయేట్, 372 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్, 86 మంది పీహెచ్.డీ. స్కాలర్లు) పట్టాలు ప్రదానం చేశారు.


ప్రపంచ ప్రఖ్యాత భారతీయ చలన చిత్ర దర్శకుడు శ్రీ ఎస్.ఎస్. రాజమౌళి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కాగా, గీతంఅధ్యక్షుడు–విశాఖపట్నం లోక్ సభ సభ్యుడు శ్రీ ఎం. శ్రీభరత్ అధ్యక్షత వహించారు.విశ్వవిద్యాలయ ఉప కులపతి ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారంతా మహాత్మా గాంధీ విగ్రహానికి, గీతం వ్యవస్థాపకుడు డాక్టర్ ఎం.వి.వి.ఎస్.మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది.ఈ సందర్భంగా, చేనేత రంగంలో విశేష కృషి, భారతదేశపు గొప్ప వస్త్ర వారసత్వాన్ని పరిరక్షించడంలో అందించిన సేవలకు గుర్తింపుగా, భారతీయ చేనేత కళాకారుడు శ్రీ గజం గోవర్ధనకు గీతం గౌరవ డాక్టరేట్ (డీ.లిట్) ప్రదానం చేసింది.విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొత్తం 17 బంగారు పతకాలను అందజేశారు. బీ.టెక్.లోని అన్ని విభాగాలలో టాపర్ గా నిలవడంతో పాటు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ఫస్ట్ ర్యాంకు సాధించిన డిగుడాడి ప్రణవ్ రాహుల్ ప్రెసిడెంట్ పేరిట నెలకొల్పిన రెండు బంగారు పతకాలను అందుకున్నారు. అలాగే, పరిశోధన, ఆవిష్కరణల రంగంలో గణనీయమైన కృషి చేసిన 86 మంది పరిశోధక విద్యార్థుల (పీహెచ్.డీ. స్కాలర్లు)కు విశ్వవిద్యాలయం డాక్టరేట్ పట్టాలను ప్రదానం చేసింది.

అత్యుత్తమ పరిశోధన విజయాలకు గాను, గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (అర్థశాస్త్ర విభాగం) అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మహ్మద్ అర్షద్ అన్సారీ, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ (రసాయన శాస్త్ర విభాగం) ప్రొఫెసర్ ఎం.ఎస్. సురేంద్రబాబులకు 'ఉత్తమ పరిశోధకుడు' (బెస్ట్ రీసెర్చర్) అవార్డులను అందజేశారు.ఈ సందర్భంగా శ్రీ రాజమౌళి స్నాతకులను ఉద్దేశించి స్ఫూర్తిదాయకమైన, ఆలోచింపజేసే ప్రసంగం చేశారు. డాక్టర్ ఎం.వి.వి.ఎస్. మూర్తి తత్వాన్ని గుర్తుచేస్తూ పట్టభద్రులను ఉత్తేజపరిచారు. అచంచలమైన అంకితభావం, అభిరుచి, కఠోర శ్రమ ద్వారా తాము ఎంచుకున్న రంగాలలో శ్రేష్ఠతను సాధించాలని సూచించారు. ప్రతి ప్రయత్నాన్ని నిబద్ధతతో, లక్ష్యంతో కొనసాగించాలని ఆయన పట్టభద్రులను ప్రోత్సహించారు.తన అధ్యక్షోపన్యాసంలో, శ్రీభరత్ పట్టభద్రులైన విద్యార్థులు అభినందిస్తూ, విజయానికి ఏడు మార్గదర్శక సూత్రాలను వివరిస్తూ రాజమౌళి గారి సందేశాన్ని పునరుద్ఘాటించారు. పెద్ద కలలు కనండి, మిమ్మల్ని మీరు నమ్మండి, గొప్ప వ్యక్తులతో కలిసి ఉండండి. మీ లక్ష్యాల పట్ల అభిరుచితో నిబద్ధతతో ఉండండి.

నిరంతరం నేర్చుకుంటూ, ఎదుగుతూ ఉండండి. వినయంగా ఉండండి, ఇచ్చిన మాటను ఎల్లప్పుడూ నిలబెట్టుకోండి అని సలహా ఇచ్చారు.వార్షిక నివేదికను సమర్పిస్తూ, హైదరాబాదులో అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, గీతం సాధించిన విజయాలను వివరించారు.

విద్య, పరిశోధన, ఆవిష్కరణలలో శ్రేష్ఠత ద్వారా సామాజిక బాధ్యత గల నాయకులను తీర్చిదిద్దడంలో విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించారు. పట్టభద్రులైన విద్యార్థులు నైతిక ప్రవర్తన, వృత్తిపరమైన నైపుణ్యం, దేశ నిర్మాణానికి తమ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ స్నాతకోత్సవ ప్రతిజ్ఞ చేశారు. రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్ వందన సమర్పణ చేశారు.17వ స్నాతకోత్సవ కార్యక్రమం, విద్యాపరమైన నైపుణ్యం, పరిశోధన, నూతన ఆవిష్కరణలు, విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధి పట్ల గీతం హైదరాబాదు అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబించింది.

ఈ కార్యక్రమం ద్వారా పట్టభద్రులైన వారు బాధ్యతాయుతమైన నిపుణులుగా, సమాజంపై అర్థవంతమైన ప్రభావాన్ని చూపగల భవిష్యత్ నాయకులుగా ఎదిగేలా సాధికారత కల్పించింది.






## మహిళా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి వినతి

**- డ్వాక్రా మహిళల ఇబ్బందులపై వినతిపత్రం**

**- తక్షణ చర్యలకు అధికారులకు ఆదేశాలు**

రాజేంద్రనగర్, ఆగస్టు 01 ( వార్త వేదిక సూర్య ) :

118వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డీఆర్ఎఫ్సీ సర్కిల్ పరిధిలోని ప్రజా సమస్యలతో పాటు డ్వాక్రా గ్రూప్ మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. వినతిని స్వీకరించిన ఎమ్మెల్యే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందేలా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ...ప్రజా సమస్యల పరిష్కారమే తమ తొలి ప్రాధాన్యత అని అన్నారు. ముఖ్యంగా డ్వాక్రా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు అవసరమైన సహకారం అందించడంతో పాటు, ప్రతి సమస్యను బాధ్యతగా తీసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని ఆమె పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో 118వ డివిజన్ అధ్యక్షుడు కోలన్ ప్రదీప్ రెడ్డి, జనరల్ సెక్రటరీ గాజుల రాహుల్, 118/119 డివిజన్ కోఆర్డినేటర్ బుచ్చిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ జయసీమ, మహిళా అధ్యక్షురాలు పరమేశ్వరి, ఉపాధ్యక్షుడు మహేష్ యాదవ్, లీగల్ సెల్ జై కృష్ణ, యూత్ ప్రెసిడెంట్ టిల్లు, సెక్రటరీ వేణు, సీనియర్ నాయకులు యుగేందర్ రెడ్డి, జగదీశ్ గౌడ్, కిట్టు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరంలో మంకాలమ్మ బోనాల ఉత్సవాలు

**రాష్ట్ర ప్రజలకు బోనాలు పండుగ శుభాకాంక్షలు**

**గ్రామ సర్పంచ్ నవీన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య**

మహేశ్వరం ఆగస్టు 1 వార్త వేదిక సూర్య

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో ఆదివారం నాడు జరిగే మంఖలమ్మ బోనాలు ఉత్సవాలు విజయవంతం చేయాలని గ్రామ సర్పంచ్ నవీన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య అన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మహేశ్వరం మండల కేంద్రంలో

మంఖలమ్మ బోనాలు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. బోనాల ఉత్సవాల్లో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బోనాల ఉత్సవాలలో మహిళల బోనాలు ఊరేగింపు ఆటపాటలతో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ బోనాల ఉత్సవాల్లో పిల్లలు పెద్దలు మహిళలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సీజనల్ వ్యాధులు ప్రభలకుండా వైద్య శిబిరాలు అవసరం

**ట్రాస్మా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి**

కూకట్ పల్లి, ఆగస్ట్ 01 (వార్త వేదిక సూర్య):




వర్షాకాలం మొదట్లో సీజనల్ వ్యాధులు ప్రభాలే ప్రమాదం ఉందని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం మన బాధ్యత అని ట్రస్మా స్టేట్ అసోసియేట్ అధ్యక్షులు లయన్ కె. రామేశ్వర్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ పద్మారావు నగర్ లోని ఆర్ ఎస్ కె హైస్కూల్ ఆవరణ లో, మల్లారెడ్డి హాస్పటల్ సౌజన్యం తో, లయన్స్ క్లబ్ అఫ్ సికింద్రాబాద్ నార్త్ ఆధ్వర్యం లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా కంటి,పంటికి,స్త్రీల సంబంధిత, పిల్లల వైద్యులు పరీక్షలు చేశారు. తల్లిదండ్రులకు,వృద్ధులకు,కాలనీ వాసులకు, ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేయడం జరిగింది.ప్రత్యేక విభాగం ఈసిజి, పంటికి సంబందించిన .అధునాతన పరికరాలతో పరీక్షలు చేయడం జరిగింది. 500 మంది ఈ కార్యక్రమం లో ఉచిత వైద్యమును పొందారు. కార్యక్రమంలో లయన్ ఆంజనేయులు , రవి కుమార్, కిషోర్, వినోద్, బాషా, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయి!

రాజేంద్రనగర్, ఆగస్టు 01 ( వార్త వేదిక సూర్య ) :

మైలర్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని శ్రీ వెంకన్నగుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం మధ్యాహ్నం దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాన్ని భక్తిపూర్వకంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రతి శనివారం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్నదాన సేవలో దాతలు, సేవా కార్యకర్తలు, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసిన కార్మిక నాయకుడు కర్కనాగరాజు

బాలానగర్, ఆగస్ట్ 01 (వార్త వేదిక సూర్య) :

మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కూకట్‌పల్లి నియోజకవర్గం ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షులు కర్కనాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్.యస్.యు.ఐ రాష్ట్ర అధ్యక్షుడిగా పొన్నం ప్రభాకర్ తో గతంలో విద్యార్థి నాయకుడిగా వారితో కలిసి పనిచేసిన రోజులను నెమరేసుకున్నారు. కార్మిక నాయకుడిగా కార్మికలకు మరింత సేవ చేయాలని దివంగత నేత పి.జే.ఆర్ ని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్ళాలని కర్కనాగరాజు కు సూచించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించటం లో కాంగ్రెస్ ప్రభుత్వం ముందువుంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ నాయకులు ఎర్ర కృష్ణ కుమార్, మొహ్సిన్ ఖురేషీ తదితరులు పాల్గొన్నారు.

## పేరుకే జీహెచ్ఎంసీ.. శంషాబాద్ ప్రజలకు రెట్టింపైన కష్టాలు: బీఆర్ఎస్ నేత కె. చక్రధర్ రెడ్డి

**డ్రైనేజీ, వీధిలైట్లు, రోడ్ల సమస్యలతో ప్రజలు ఇబ్బందులు**

**- ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని విమర్శ**

**- శంషాబాద్ అభివృద్ధిపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్**




రాజేంద్రనగర్, ఆగష్టు 01 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శంషాబాద్ జీహెచ్ఎంసీ సర్కిల్ ప్రజలకు పేరుకే జీహెచ్ఎంసీగా మారిందని, కానీ ప్రజల సమస్యలు మాత్రం రోజురోజుకూ పెరుగు తున్నాయని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కె. చక్రధర్ రెడ్డి విమర్శించారు.ఒకప్పుడు మున్సిపాలిటీగా ఉన్న సమయంలో నైనా కొంత మేర ప్రజా సమస్యలకు పరిష్కారం లభించేదని, ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధిలోకి వచ్చిన తర్వాత కూడా డ్రైనేజీ, రోడ్లు, వీధిలైట్లు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాల విషయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో ప్రజల మధ్య తిరిగిన ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు ఇప్పుడు ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. అధికార యంత్రాంగం కూడా ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తోందని అన్నారు. శంషాబాద్ అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందిన ప్రాంతమైనప్పటికీ, కాలనీల్లో మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందని, ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న అభివృద్ధి ఎప్పుడు జరుగుతుందో చెప్పాలని, లేకపోతే ప్రజలే ప్రజాస్వామ్య పద్ధతిలో తమ నిరసనను వ్యక్తం చేసే పరిస్థితి వస్తుందని కె. చక్రధర్ రెడ్డి హెచ్చరించారు.

## బోనాల మహోత్సవాలకు ప్రభుత్వ భారీ కానుక

**- రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని 80 దేవాలయా లకు రూ.27 లక్షల గ్రాంట్ చెక్కుల పంపిణీ**

**- శివరాంపల్లిలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు హర్కు వేణుగోపాల్**

**- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలి -- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



రాజేంద్రనగర్, ఆగస్టు 01 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే బోనాల మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిహెచ్ఎంసీ పరిధిలోని అమ్మవారి దేవాలయాల్లో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ఆలయాల అలంకరణ, విద్యుత్ దీపాలంకరణ, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సదుపాయం, భద్రతా ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి అన్ని ఏర్పాట్ల కోసం ప్రభుత్వం ప్రత్యేక గ్రాంట్లను మంజూరు చేసింది. ఈ క్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని 80 దేవాలయాలకు మొత్తం రూ.27 లక్షల విలువైన గ్రాంట్ చెక్కులను శివరాంపల్లిలోని రాందేవ్ బాబా ఆలయ ప్రాంగణంలో శనివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పంపిణీ చేశారు. ప్రభుత్వ సలహాదారు హర్కు వేణుగోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆలయ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోనాల పండుగకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ, ప్రభుత్వం ప్రతి ఏడాది దేవాలయాలకు ఆర్థిక సహాయం అందిస్తూ ఉత్సవాల నిర్వహణకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న గ్రాంట్లను ఆలయ కమిటీలు పారదర్శకంగా వినియోగించి, ఆలయాలను సుందరంగా అలంకరించాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి, ఆచార సంప్రదాయాల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం నియోజకవర్గంలోని 80 దేవాలయాల కమిటీ ప్రతినిధులకు మొత్తం రూ.27 లక్షల విలువైన గ్రాంట్ చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. గ్రాంట్ చెక్కులు అందుకున్న ఆలయ కమిటీ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రభుత్వం అందించిన నిధులతో బోనాల మహోత్సవాలను మరింత ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీల ప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళా భక్తులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఆప్యాయ వాతావరణంలో పౌర్ణిమ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్**



కూకట్‌పల్లి, ఆగస్ట్ 01 (వార్త వేదిక సూర్య) :

కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ కార్యాలయంలో ఆప్యాయత, ఆత్మీయతల నడుమ కార్యాలయ సిబ్బందిలోని పౌర్ణిమ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రతి మనిషి జీవితంలో జన్మదినం ఒక ప్రత్యేకమైన సందర్భమని, అది కొత్త ఆశయాలకు, కొత్త లక్ష్యాలకు నాంది పలికే రోజు అని బండి రమేష్ పేర్కొన్నారు. కార్యాలయంలోని సిబ్బంది, నాయకులు ఆమెకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకలు స్నేహపూర్వక, ఆప్యాయ వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ కొనసాగాయి. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, రామారావు, రమణ, కామినేని వాసు, అస్లాం, శ్రీనివాస్, మహేష్, నాగార్జున, అరుణ్, బాలరాజు, సృజన్, పర్వేట్, సంధ్య, రమాదేవి, జ్యోతి తదితరులు పాల్గొని పౌర్ణిమకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల అనంతరం అందరూ కలిసి మిఠాయిలు పంచుకొని ఆనందాన్ని పంచుకున్నారు. పౌర్ణిమ జన్మదిన వేడుకలు కార్యాలయంలో ఆత్మీయ అనుబంధాలకు ప్రతీకగా నిలిచి, పాల్గొన్న వారందరిలో ఆనందాన్ని నింపాయి.

## నర్కుడ గ్రామంలో ఘనంగా వనమహోత్సవం

**ఇంటింటికి మొక్కల పంపిణీ.. పచ్చదనం పెంపునకు పిలుపు**

రాజేంద్రనగర్, ఆగస్టు 01 ( వార్త వేదిక సూర్య ) :



శంషాబాద్ మండలం నర్కుడ గ్రామ పంచాయతీలో వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి మొక్కలను పంపిణీ చేసి, ప్రజలతో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ పేర్కొన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించి, భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, అధికారులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అఖిలభారత రైతు మహాసభలు జయప్రదం చేయండి

**జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 1 (వార్తా వేదిక సూర్య )



నవంబర్ లో నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుగు అఖిల భారత కిసాన్ సభ 36 వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నల్గొండ నియోజకవర్గస్థాయి విస్తృత సమావేశం ఎం వి ఎన్ విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రంగారెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రైతు కార్మిక వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని ఆరోపించారు. రైతాంగానికి మద్దతు ధర చట్టం చేయకుండా విద్యుత్ సంస్కరణల బిల్లు తెచ్చి మోటార్లకు మీటర్లు బిగిస్తామని చెప్పడం దురదృష్టకరమని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని ,అంబానీలకు అప్పచెప్పుతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. రైతు చేతిలో భూమి లేకుండా కార్పోరేట్ వ్యవసాయాన్ని తెచ్చి రైతులు కూలిగా మార్చే కుట్ర చేస్తుందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా రైతాంగం వ్యవసాయాన్ని రక్షించుకోవడానికి ఉద్యమాలకు సిద్ధమవుతున్నారని అన్నారు. ఉపాధి హామీ రక్షణ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో సేవ్ ఇండియా నినాదంతో ఆగస్టు 10న జైల్ బరో కార్యక్రమం అన్ని మండల పట్టణ కేంద్రాలలో నిర్వహించాలని పిలుపునిచ్చారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దున్నేవాడికి భూమి దక్కాలని సాగిన వీర తెలంగాణ సాయుధ పోరాట లో ప్రముఖ పాత్ర పోషించిన నల్లగొండ గడ్డ పై ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ మహాసభలు జరగడం ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. మహాసభల నిర్వహణ, సెమినార్లు వేలాదిమందితో కవాతు, ట్రాక్టర్ ర్యాలీలు నిర్వహించి రైతు ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ.. విద్యా వైద్యం ప్రభుత్వ రంగంలో కొనసాగాలని ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయి వరకు బస్తీ దవాఖానలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏరియా హాస్పిటల్స్ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యా ,వైద్య విధానంపై సర్వే నిర్వహించి అందులో జరుగుతున్న లోపాలను ప్రభుత్వం దృష్టికి తేవాలని పిలుపునిచ్చారు. స్థానిక సమస్యలపై సర్వేలు నిర్వహించి సమస్యలపై అధ్యయనం చేసి అధికారులకు వినతి పత్రాలు ఇవ్వాలని అన్నారు ఎస్ ఐ ఆర్ పై బిఎల్ఏలు అప్రమత్తంగా ఉండి అర్హులు ఓట్లు పోకుండా చూడాలని అన్నారు. పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ లు ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, పాలడుగు నాగార్జున, పాలడుగు ప్రభావతి, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ,జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి, కొండ అనురాధ ,నల్లగొండ తిప్పర్తి మండల కార్యదర్శి నలపరాజు సైదులు, మన్నెం బిక్షం, సీనియర్ నాయకులు ఊట్కూరి నారాయణరెడ్డి పట్టణ,మండల తుమ్మల పద్మ ,అవుట రవీందర్ , దండెంపల్లి సరోజ, బ్రహ్మానంద రెడ్డి, దొంగరి వెంకన్న, భీమగాని గణేష్ ,సుల్తానా, గుండాల నరేష్, గండమల్ల రాములు, కొండ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# నాగర్‌కర్నూల్

# ఆపరేషన్ ముస్కాన్ ద్వారా విశేష విజయాలు

**124 మంది చిన్నారులకు రక్షణ -- 108 కేసుల నమోదు**

**బాల కార్మికులను పనిలో పెట్టుకున్న యజమానులపై చట్టపరమైన చర్యలు**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



నల్లగొండ బ్యూరో, ఆగస్టు 1 (వార్తా వేదిక సూర్య )

పిల్లల హక్కుల పరిరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, తప్పిపోయిన, నిరాశ్రయులైన మరియు ప్రమాదకర పరిస్థితుల్లో జీవిస్తున్న చిన్నారులను గుర్తించి రక్షించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన "ఆపరేషన్ ముస్కాన్--12 " కార్యక్రమం లో నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ విశేష ఫలితాలు సాధించిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. జూలై నెల మొత్తం ప్రత్యేక కార్యాచరణగా చేపట్టిన ఈ ఆపరేషన్‌లో జిల్లా పోలీస్ శాఖలోని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ తదితర శాఖల సమన్వయంతో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రైస్ మిల్లులు, బేకరీలు, హోటళ్లు, వర్క్‌షాపులు, పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు, నిర్మాణ ప్రదేశాలు మరియు ఇతర ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా మొత్తం 124 మంది చిన్నారులను సంరక్షించినట్లు ఎస్పీ వెల్లడించారు. వీరిలో 122 మంది బాలురు, ఇద్దరు బాలికలు ఉన్నారని తెలిపారు.

చిన్నారులను అక్రమంగా పనుల్లో నియమించుకున్న 108 మంది యజమానులపై కేసులు నమోదు చేసి, సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.సంరక్షించిన చిన్నారుల్లో అధిక సంఖ్యలో బీహార్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వారు ఉన్నారని, వీరిలో చాలామంది రైస్ మిల్లులు, బేకరీలు, హోటళ్లు మరియు ఇతర వాణిజ్య సంస్థల్లో పనిచేస్తున్నట్లు గుర్తించామని తెలిపారు.రక్షించిన చిన్నారులందరినీ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఎదుట హాజరుపరిచి, వారి కుటుంబ వివరాలను సేకరించి, చట్టపరమైన నిబంధనల మేరకు తల్లిదండ్రులకు అప్పగించడం లేదా అవసరమైన సంరక్షణ గృహాలకు తరలించడం జరిగిందని తెలిపారు.

అలాగే వారి విద్య, పునరావాసం, సంక్షేమం కోసం సంబంధిత శాఖల ద్వారా అవసరమైన చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, బాల కార్మిక వ్యవస్థ సమాజానికి శాపమని, ప్రతి చిన్నారికి విద్య, రక్షణ, ఆరోగ్యం, సురక్షితమైన బాల్యం అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. 14 సంవత్సరాల లోపు పిల్లలను ఎలాంటి పనుల్లోనూ నియమించడం చట్టవిరుద్ధమని, అలాగే 14 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలలను ప్రమాదకర పరిశ్రమల్లో పనిలో పెట్టడం కూడా నేరమేనని స్పష్టం చేశారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.ప్రజలు తమ పరిసరాల్లో బాల కార్మికులు పనిచేస్తున్నట్లు గమనించినా, ఏ చిన్నారి ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నట్లు తెలిసినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్--100/112, చైల్డ్ హెల్ప్‌లైన్--1098కు సమాచారం అందించి చిన్నారుల రక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆపరేషన్ ముస్కాన్-12 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు నెల రోజుల పాటు అదనపు ఎస్పీ రమేష్ గారి పర్యవేక్షణలో డీసీఆర్‌బీ సీఐ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో మూడు సబ్ డివిజనల్ ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి పనిచేసి బాలలను రక్షించిన యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఎస్ఐ అంజలి, సిబ్బంది, కార్మిక శాఖ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం గణేష్, ఎన్‌జీఓ శోభారాణి మరియు వారి సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.



## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

వనపర్తి, ఆగస్టు01 :( వార్తా వేదిక సూర్య ) :

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వనపర్తి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఈశ్వరయ్య అన్నారు. నశా ముక్త్ భారత్ అభియాన్ మేరా యువ భారత్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి "నశా ముక్త్ భారత్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులకు వ్యాసరచన తదితర పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ఎక్సైజ్ ఎస్సై పృథ్వీరాజ్ సునీత ఆధ్వర్యంలో బహుమతి ప్రదానం చేశారు.

## బాధలో ఉన్న కుటుంబాలకు ఎల్లేని సుధాకర్ రావు ఓదార్పు

ఆగస్టు01 వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :



పెద్దకొత్తపల్లి మండలం యాపట్ల గ్రామానికి చెందిన తిప్పరాజు బక్కయ్య, దేదినేనిపల్లి గ్రామానికి చెందిన కొండల్ రావు మరణవార్త తెలుసుకున్న కొల్లాపూర్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ ఎల్లేని సుధాకర్ రావు వారి నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శోకసంద్రంలో మునిగిపోయిన కుటుంబ సభ్యులను ఓదార్చుతూ, "మీ బాధలో నేను కూడా భాగస్వామినే... ధైర్యంగా ఉండండి. ఈ కష్టకాలాన్ని ఎదుర్కొనేందుకు నేను ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటాను" అని భరోసా కల్పించారు.

## తెలంగాణ పోలీస్ నియామకాలకు నోటిఫికేషన్ విడుదల

**- 7,437 పోస్టుల భర్తీ.. ఆగస్టు 19 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు**

రాజేంద్రనగర్, ఆగస్టు 01 ( వార్త వేదిక సూర్య ) :

తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ప్రభుత్వం శుభవార్త అందించింది. పోలీస్ శాఖలో భారీ నియామకాలకు రంగం సిద్ధమైంది. రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక మండలి (టీఎస్ఎల్‌పీఆర్‌బీ) ఆధ్వర్యంలో మొత్తం 7,437 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల అయ్యాయి.ఈ నియామ కాలకు సంబంధించి ఆగస్టు 19వ తేదీ నుంచి సెప్టెంబర్ 9వ తేదీ వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. పోలీస్ శాఖతో పాటు స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పీఎఫ్), అగ్నిమాపక శాఖ, జైళ్ల శాఖల్లోని ఖాళీలను భర్తీ చేయనున్నారు.ఈ నియామకాల్లో కానిస్టేబుల్ స్థాయి పోస్టులు అధికంగా ఉండగా, ఆయా శాఖలకు సంబం ధించిన ఇతర పోస్టులు కూడా ఉన్నాయి. అర్హతలు కలిగిన అభ్యర్థులు నిర్ణీత గడువులోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.పోలీస్ ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న అభ్యర్థులు నోటిఫికేషన్‌లో పేర్కొన్న విద్యార్హతలు, వయోపరిమితి, ఎంపిక విధానం, శారీరక ప్రమాణాల వివరాలను పరిశీలించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. యువతకు పోలీస్ కొలువుల గొప్ప అవకాశం.. పట్టుదలతో సాధన చేసి లక్ష్యాన్ని చేరుకోవాలని అధికారులు సూచించారు.

## బాలానగర్, రాజాపూర్ ఫ్లైఓవర్ పనులు వేగవంతం చేయాలి...

**సర్వీస్ రోడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలని ఆదేశించిన జిల్లా ఎస్పీ డి. జానకి...**

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 1(వార్తావేదిక సూర్య ):





మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్, రాజాపూర్ ప్రాంతాల్లో జాతీయ రహదారి-44పై నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ పనులను జిల్లా ఎస్పీ డి. జానకి, శనివారం ఆకస్మికంగా పరిశీలించారు. ఫ్లైఓవర్ ఇరువైపులా ఉన్న సర్వీస్ రోడ్లను కాలినడకన పరిశీలించిన ఎస్పీ, ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా రోడ్లపై ఏర్పడిన గుంతలు, బురదతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ ప్రతినిధులకు తక్షణమే మరమ్మతులు చేపట్టి గుంతలను పూడ్చాలని ఆదేశించారు. వర్షాకాలంలో సర్వీస్ రోడ్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఫ్లైఓవర్ నిర్మాణ పనులను వేగవంతం చేసి, నాణ్యతా ప్రమాణాలు, రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తూ నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని ఎస్పీ ఆదేశించారు. ఈ పరిశీలనలో జడ్చర్ల రూరల్ సీఐ మహేష్, బాలానగర్ ఎస్సై నరేందర్ రెడ్డి తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# "వెల్లటూరులో తాగునీటి సమస్యపై సందర్శించిన బీజేపీ నాయకులు

ఆగస్టు01 వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :

చిన్నంబావి మండల పరిధిలోని వెల్లటూరు గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యపై రాష్ట్ర బీజేపీ నాయకులు కురువ చిన్న మల్లయ్య,జేపీ నాయకుడు కురువ చిన్న మల్లయ్య, జనరల్ సెక్రటరీ జగ్గరి శ్రీధర్‌రెడ్డి, చిన్నంబావి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు వివిధ కాలనీల్లో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. యాదవుల కాలనీ, తెలుగువారి కాలనీ, వాల్మీకుల కాలనీ, కాల్వకట్ట కాలనీ, ఎస్సీ కాలనీ, ఓసీ కాలనీల్లో నీటి సమస్యను పరిశీలించారు.గ్రామంలోని ఆరు బోర్లు నీరు రాక అడుగంటిపోయాయని తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ బెక్కెం సుజాతమ్మ ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ నాయకుడు కురువ చిన్న మల్లయ్య, నాగర్‌కర్నూల్ జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గరి శ్రీధర్‌రెడ్డి, చిన్నంబావి మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, నాయకులు




గణేష్‌రెడ్డి, సంపత్‌కుమార్, మేకల చెన్నయ్య, మద్దిలేటి, డీఎన్ రాము, ఉమేష్ చంద్ర, వెంకటస్వామి, శివకుమార్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, పల్లి నరసింహ, పూజారి నరసింహ, విజయ్‌కుమార్, జోగు మధు తదితరులు పాల్గొన్నారు.

# శారీరక దృఢత్వమే పోలీసింగ్‌కు పునాది



**జిల్లా ఎస్పీ డి. జానకి**

మహబూబ్‌నగర్ బ్యూరో ఆగస్టు 01(వార్త వేదిక సూర్య):

ప్రజలకు సమర్థవంతమైన పోలీసు సేవలు అందించాలంటే ప్రతి పోలీసు అధికారి శారీరకంగా దృఢంగా, మానసికంగా అప్రమత్తంగా ఉండి క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ డి. జానకి, సూచించారు. శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కవాతు మైదానంలో నిర్వహించిన వారాంతపు కవాతుకు హాజరైన ఎస్పీ పరేడ్‌ను పరిశీలించారు. అనంతరం అధికారులు, పోలీసు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ పోలీసు విధులు అత్యంత బాధ్యతాయుతమైనవని, వాటిని సమర్థవంతంగా నిర్వర్తించేందుకు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, అప్రమత్తత ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది రోజువారీ వ్యాయామం, పరేడ్, ఫిట్‌నెస్ కార్యక్రమాల్లో క్రమం తప్పకుండా పాల్గొని శారీరక సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని



సూచించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలంటే శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వం కూడా అవసరమని పేర్కొన్నారు. విధుల నిర్వహణలో సమయపాలన, నిజాయితీ, అంకితభావం, క్రమశిక్షణ పాటిస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించిన ఎస్పీ, ప్రతి పోలీసు సిబ్బంది తమ సేవల ద్వారా శాఖ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎన్.బి. రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణా రెడ్డి, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, ఆర్‌ఐలు కృష్ణయ్య, నగేష్, అశోక్ కుమార్, రూరల్ ఎస్ఐ విజయ్ కుమార్‌తో పాటు ఇతర అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్--12 తో 80 మంది చిన్నారుల రక్షణ



మహబూబ్‌నగర్, ఆగస్టు 1 (వార్త వేదిక సూర్య):

మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్--12 విజయవంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ డి. జానకి, తెలిపారు. నెల రోజుల పాటు అన్ని శాఖల సమన్వయంతో చేపట్టిన ప్రత్యేక చర్యల్లో మొత్తం 80 మంది చిన్నారులను రక్షించినట్లు వెల్లడించారు. జూలై 1 నుంచి 31 వరకు అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం పర్యవేక్షణలో నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో 76 మంది బాలురు, 4 మంది బాలికలు రక్షించబడ్డారని, వీరిలో ఇతర రాష్ట్రాలకు చెందిన 18 మంది చిన్నారులు కూడా ఉన్నట్లు తెలిపారు. బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, భిక్షాటన, విద్యకు దూరమైన చిన్నారులను గుర్తించి రక్షించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. ఆపరేషన్‌లో భాగంగా 79 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించిన ఎస్పీ, రక్షించిన చిన్నారులను సంబంధిత అధికారుల సమక్షంలో వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకులకు అప్పగించినట్లు తెలిపారు. జిల్లాలో బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, చిన్నారుల అక్రమ రవాణా, భిక్షాటన వంటి అంశాలపై పోలీసులు నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రమాదంలో ఉన్న చిన్నారులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్, డయల్--100 లేదా చైల్డ్ హెల్ప్‌లైన్--1098కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో పనిచేసిన డివిజనల్ బృందం, ఏహెచ్‌టీయూ సిబ్బంది, చైల్డ్‌లైన్ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ఇతర శాఖల అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. చిన్నారుల సంక్షేమం కోసం ఇదే సేవా స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు.

## గీతన్నల చైతన్య యాత్రను జయప్రదం చేయండి

**కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మాధగని రామస్వామి**

గట్టుప్పల.ఆగస్టు1 వార్త వేదిక సూర్య:



ఆగస్టు 2 నుండి 18 వరకు నిర్వహించనున్న గీతన్నల చైతన్య యాత్రను విజయవంతం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మాధగని రామస్వామి గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.గీతన్నల సంక్షేమనికి కృషి చేయాలని కోరారు.గీత చైతన్య యాత్రకు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు

## కచం కృష్ణమూర్తికి ఘన నివాళి

గట్టుప్పల.ఆగస్టు 1 వార్త వేదిక సూర్య:



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కచం కృష్ణమూర్తి 20వ వర్ధంతిని శనివారం గట్టుప్పల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన తెలంగాణ సాయుధ పోరాటంలో చేసిన సేవలను వక్తలు స్మరించుకున్నారు. కార్యక్రమంలో బండ శ్రీశైలం, కర్నాటి మల్లేశం, చాపల మారయ్య, లక్ష్మీనారాయణ, కర్నాటి సుధాకర్, వెంకటేశం, బుచ్చి రెడ్డి, అచిన శ్రీనివాస్, వల్లూరి శ్రీశేలం, పెదగని నర్సింహ,తదితరులు పాల్గొన్నారు

## కె జి బి వి గుర్రంపోడు లో గెస్ట్ లెక్చరర్ పోస్ట్ కు దరఖాస్తుల ఆహ్వానం

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 1 (వార్తా వేదిక సూర్య )




2026 -27 విద్యాసంవత్సరానికి గాను గుర్రంపోడు మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ఇంట ర్మీడియట్ మొదటి సంవత్సరం ఎం.పి.హెచ్. డబ్ల్యూ కోర్సు ను బోధించటానికి కేవలం తాత్కాలిక పద్ధతిలో నర్సింగ్ -1 గెస్ట్ అధ్యాపకులుగా పని చేయటానికి మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ డి. విజయ శ్రీ అన్నారు, అభ్యర్థులు ఎం.ఎస్.సి నర్సింగ్ చేసి ఉండి లేదా బీఎస్సి నర్సింగ్ చేసిన, అనుభవం కలిగిన మహిళలు గెస్ట్ అధ్యాపకులుగా పని చేయటానికి ఆగస్ట్ 4 వ తేదీ అనగా 04/08/2026 వరకు కె.జి.బి.వి గుర్రంపోడు లో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేసారు.

## ఈ నెల 6న అక్రిడేషన్ 3వ కమిటీ

ఆగస్టు01 వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :



వనపర్తి జిల్లా అక్రిడేషన్ కమిటీ 3వ సమావేశం ఈనెల 6న నిర్వహించనున్నట్లు డీపీఆర్ఓ సీతారాం నాయక్ తెలిపారు. అక్రిడేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలనుకునే మీడియా మిత్రులు ఈనెల 3వ తేదీ సాయంత్రంలోగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. 3వ తేదీ తర్వాత వచ్చే దరఖాస్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు.

## యూడీఐడీ కార్డుల ప్రక్రియ




ఆగస్టు01 వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :

జిల్లాలో దివ్యాంగులకు సంబంధించి యూడీఐడీ కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్ అప్లికేషన్స్ లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 2025 మార్చి 1 నుంచి ఇప్పటివరకు మొత్తం 2,647 యూడీఐడీ కార్డులు జారీ చేయగా,782 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 74
ఆదివారం
02 ఆగస్టు 2026

## వాతావరణ పరిస్థితుల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలి

### జిల్లా అదనపు ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు



**నాగర్ కర్నూల్ రూరల్ ఆగస్టు 01 ( వార్త వేదిక సూర్య ) :** నాగర్ కర్నూల్ జిల్లాలో వాహనదారులు వాహనాలు సరైన కండిషన్లో ఉండేలా చూసుకోవాలి,అధిక వేగంతో వెళ్ళరాదు. వాహనం నడిపే టప్పుడు సిట్ బెల్ట్ ,హెల్మెట్ ధరించాలి. ఇండికేటర్స్ ఉప యోగిస్తూ వాహనం నడపాలి. ప్రజలు లోతట్టు ప్రాంతాలకు, నిరు ప్రవహిత ప్రాంతాలకు వెళ్ళరాదు, చెట్ల క్రింద నిల్చోరాదు,పాత ఇల్లు, విద్యుత్ పరికరాలు వద్ద అప్రమత్తంగా ఉండాలి. పర్యాటక ప్రాంతాలకు వెళ్లేవారు అక్కడ సూచించిన సూచికలను తప్పనీ సరిగా పాటించాలి.అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 స్థానిక పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని కోరారు.

## కాచం కృష్ణమూర్తి ఆదర్శం నేటికీ అవసరం

### ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి

**నాంపల్లి, ఆగస్టు 1(వార్త వేదిక సూర్య ):** ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం నాంపల్లి మండలం బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం ముందు కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి గారి 20 వర్ధంతి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ కామ్రేడ్ కృష్ణమూర్తి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారని తెలంగాణ వ్యాప్తంగా వీర తెలంగాణ సాయుధ పోరాటంలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా అయ్యా నీ కాళ్లు మొక్కుతా అన్న పేదవాళ్ళను బంధుకులిచ్చి పోరాట బాటను నడిపించిన యోధుడు అని ఆయన అన్నారు ఆదర్శానికి నిలువెత్తు రూపం అని అంచు పంచ తెల్ల చొక్కాతో భుజాన సంచి వేసుకుని గ్రామ గ్రామాలు తిరిగి పేదవాళ్ల గుడిసెల్లో నిద్రించిన వాళ్ల కష్టాల్లో భాగమైన కమ్యూనిస్టు యోధుడని దళంలో చురుగ్గా పాల్గొని ఈ ప్రాంతంలో ఎర్రజెండా పోరాటాలు నడిపిన యోధుడని ఆయన కొనియాడారు రైతు కూలీలకు కూలిరెట్లు పెంచాలని కూలి పోరాటాలు నడిపించి నా మహా మనిషిని ఆయన అన్నారు రైతులకు గిట్టుబాటు ధరకు గ్రామ గ్రామాన తిరిగి కూలి సంఘాలు పెట్టి ఉద్యమాలు నడిపించిన కృష్ణమూర్తిగారు కి ఘన నివాళులు అర్పించారు ఆయన స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మునుగోడు డివిజన్ అధ్యక్షుడు కొమ్ము లక్ష్మయ్య సిఐటియు మండల కన్వీనర్ ఎదుళ్ళ సునీత డివైఎఫ్ఐ మండల నాయకులు పెరుమాండ్ల రాజు, నాంపల్లి జగదీష్, మల్లేశ్వరి పాల్గొన్నారు

## ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయండి


### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

**నాంపల్లి, ఆగస్టు 1(వార్త వేదిక సూర్య ):** నాంపల్లి. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాంపల్లి మండల కేంద్రము లో ఈనెల 8, 9 జరిగే జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతుల కరపత్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలల విడుదల చేయడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ పోరాటాల పురిటి గడ్డ మునుగోడు నియోజకవర్గం నాంపల్లి మండల కేంద్రంలో నిర్వహించే ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులకు నల్గొండ జిల్లా వ్యాప్తంగా సుమారు వందమంది ముఖ్య కార్యకర్తలు ఈశిక్షణ తరగతులకు హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలోాచీవీజిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, ఎస్ఎఫ్ఐ నాయకులు నవదీప్, నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గణేష్, వర్షిత్ , గర్ల్స్ అధ్యక్ష కార్యదర్శులు స్పందన, శ్రీహర్షిత, పూజ,ఇనోష్ కుమార్, మణికంఠ,అఖిల్, నరేందర్, స్వామి,సాయి కుమార్, వెన్నెల, అభిలాష్, రాంచరణ్, యశ్వంత్,ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

### బిఆర్ఎస్ నాయకులు - పాక సాయి

**సికింద్రాబాద్, ఆగస్టు 01 (వార్త వేదిక సూర్య):** నా జన్మదిన సందర్భంగా ప్రత్య క్షంగా, ఫోన్ ద్వారా, సోషల్ మీడియా వేదికగా శు భాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ బౌద్ధనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాక సాయి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనతో కలిసి పనిచేస్తున్న పార్టీ నాయ కులు, కార్యకర్తలు, మిత్రులు, కుల బంధువులు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు అందించిన అభినందనలు తనకు ఎంతో ఆనందాన్ని కలిగించాయని పేర్కొన్నారు. తనపై చూపిస్తున్న ప్రేమ, అభిమానం, ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షిస్తూ, ప్రజాసేవలో మరింత అంకితభావంతో పనిచేస్తానని పాక సాయి తెలిపారు.



## నేడు మహేశ్వరం లో మంకాలమ్మ బోనాలు ఉత్సవాలు

### మహేశ్వరం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గద్దగూటి ఎట్టయ్య

**మహేశ్వరం ఆగస్టు 1 వార్త విదిక సూర్య** ఆషాడ మాసంలో శ్రీశ్రీ మంఖలమ్మ బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని , మహేశ్వరం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గద్ద గూటి ఎట్టయ్య తెలిపారు, ఎట్టయ్య, మాట్లాడుతూ మహేశ్వరం కేంద్రంలో మంఖలమ్మ బోనాలు ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. బోనాల ఉత్సవాల్లో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బోనాల ఉత్సవాలలో మహిళల బోనాలు ఊరేగింపు ఆటపాటలతో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ బోనాల ఉత్సవాల్లో పిల్లలు పెద్దలు మహిళలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు.

# విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన ట్రాఫిక్ పోలీసులు



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 1 (వార్తావేదిక సూర్య):** విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో మహబూబ్‌నగర్ ట్రాఫిక్ పోలీసులు శనివారం పట్టణంలోని అల్ నూర్ హై స్కూల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ డి.జానకి, ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె.బాల్య నాయక్, ఏఎస్ఐ అంజిలయ్య, పీసీ ఎల్.రమేష్ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు. మైనర్లు వాహనాలు నడపడం వల్ల కలిగే చట్టపరమైన పరిణామాలు, ట్రిపుల్ రైడింగ్, అతివేగం, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం వంటి ప్రమాదకర చర్యల వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు.

విద్యార్థులు తాము ట్రాఫిక్ నియమాలను పాటించడంతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితులను కూడా వాటిని పాటించేలా చైతన్యం కల్పించాలని సూచించారు.

చిన్న వయస్సులోనే రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందితే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ క్రమశిక్షణ పెంపొందించేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు.

# మల్కాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకుల సేవలు అభినందనీయం



### పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ అశోక్ కుమార్...

**మహబూబ్ నగర్ బ్యూరో,ఆగస్టు 1(వార్త వేదిక సూర్య ):** చౌడాపూర్ మండలంలోని మల్కాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని బూత్ నంబర్--169లో సర్ కార్యక్రమాన్ని 100 శాతం విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా పి ఏ సి ఎస్ ఉమ్మడి కుల్కచర్ల వైస్ చైర్మన్ అశోక్ కుమార్ సంబంధిత అధికారులను, ప్రజాప్రతినిధులను, కార్యకర్తలను అభినందించారు. ఈ సందర్భంగా బి ఎల్ ఓ,సెక్రటరీ రేణుక, గ్రామ సర్పంచ్ లావణ్య--రామాంజనేయులు, బి ఎల్ ఏ మరియు ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ గోపాల్ నాయక్, సొసైటీ డైరెక్టర్ చినకురవ వెంకటయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది కారోబార్ వెంకటయ్య, వాటర్‌మ్యాన్ శివ, బుక్‌కీపర్ రవి, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్యతో పాటు సహకరించిన వివిధ రాజకీయ పార్టీల నాయకులను ప్రత్యేకంగా అభినందించారు. అశోక్ కుమార్ మాట్లాడుతూ, మల్కాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులకు ఏ పని అప్పగించినా దానిని యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తారని ప్రశంసించారు. గతంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కూడా ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి కేవలం 24 గంటల్లోనే 170 సభ్యత్వాలను నమోదు చేసి ఆదర్శంగా నిలిచారని గుర్తుచేశారు. ఇలాంటి చురుకైన నాయకత్వం గ్రామానికి ఉండటం తమ అదృష్టమని పేర్కొంటూ, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# తల్లిపాలే శిశువుకు సంపూర్ణ పోషకాహారం



### ఆరోగ్యవంతమైన జీవితానికి తొలి పునాది: జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా....

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 1 (వార్త వేదిక సూర్య ):** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు--2026 సందర్భంగా ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా శనివారం మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నవజాత శిశువు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు తల్లిపాలే సంపూర్ణ పోషకాహారమని పేర్కొన్నారు. శిశువు జన్మించిన తొలి గంటలోనే తల్లిపాలను ప్రారంభించడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెంపొందడంతో పాటు అనేక అంటువ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని తెలిపారు. పుట్టిన తొలి ఆరు నెలల వరకు శిశువుకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అనంతరం వయస్సుకు తగిన పౌష్టికాహారంతో పాటు రెండేళ్ల వరకు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించాలని సూచించారు.

తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రతి కుటుంబంలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. గర్భిణులు, బాలింతలకు శాస్త్రీయ అవగాహన కల్పిస్తూ తల్లిపాలను ప్రోత్సహించేందుకు వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తల్లి, శిశు ఆరోగ్య సంరక్షణలో తల్లిపాల పాత్ర అత్యంత కీలకమని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఇది ఎంతో దోహదపడుతుందని తెలిపారు.

అలాగే, శిశువుకు అవసరమైనంత తల్లిపాలు ఇచ్చిన తర్వాత మిగిలిన పాలను వృథా చేయకుండా లి"సుషేనా ఫౌండేషన్ -- దాత్రి మిల్క్ బ్యాంక్"లికు దానం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ పాలు తల్లిపాలు అందించే అవకాశం లేని నవజాత శిశువులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అంతకుముందు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో కలెక్టర్ పాల్గొన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేసే ప్లకార్డులు, నినాదాలతో సాగిన ఈ ర్యాలీలో తల్లులు, వైద్యులు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థినులు, ఆరోగ్య సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రంగా అజ్మీరా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఏ. శ్రీనివాసులు, జిల్లా సంక్షేమ అధికారి జరీనా, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, వైద్య విద్యార్థులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు సకాలంలో యుడిఐడి కార్డులు అందేలా చర్యలు చేపట్టాలి

**నాగర్ కర్నూల్ ఆగస్టు 01( వార్త వేదిక సూర్య ) :** నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల్ల చెంచుల కోసం ప్రత్యేక మొబైల్ క్యాంపులు,శ్రవణ లోపం ఉన్న దివ్యాంగుల పరీక్షలకు సౌండ్‌ప్రూఫ్ గది ఏర్పాటు చేయాలి, అచ్చంపేట ఆస్పత్రిలో ప్రత్యేక సదరం క్యాంప్ ఏర్పాట్లు, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా చేరేలా సదరం యూనిక్ డిసెబిలిటీ ఐడీ కార్డుల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఎస్ఈఆర్ పి డసీఈవో దివ్య దేవరాజన్ జిల్లా కలెక్టర్లు, అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు డిఆర్డిఏ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సదరం సర్టిఫికెట్ల జారీపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆమె ఈ సందర్భంగా జిల్లాల వారీగా యుడిఐడి కార్డుల జారీ, సదరం కేంద్రాల పనితీరు, పెండింగ్ దరఖాస్తులు, వైద్య బోర్డుల సేవలు, మౌలిక సదుపాయాలు, సిబ్బంది అందుబాటు, ప్రజలకు అందుతున్న సేవలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారు. సీఈవో దివ్య దేవరాజన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఆధునిక సౌకర్యాలతో సదరం యుడిఐడి కేంద్రాలను అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం రూ.10 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు వ్యయం చేస్తోందని ఆమె తెలిపారు. ప్రతి కేంద్రంలో సేవలను వేగవంతం చేసేందుకు ఇద్దరు డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమిస్తున్నట్లు వెల్లడించారు. గత 75 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 27,839 మంది దివ్యాంగులకు యుడిఐడి కార్డులు ఆమోదించడం జరిగిందని, ఇంకా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను అత్యవసరంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. జనాభా అధికంగా ఉన్న జిల్లాలు, పట్టణ ప్రాంతాల్లో దివ్యాంగులు ఇబ్బందులు పడకుండా అవసరమైతే రెండో సదరం యుడిఐడి కేంద్రాన్ని ఏర్పాటు



చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. అలాగే జిల్లా కలెక్టర్లు స్వయంగా సదరం కేంద్రాలను సందర్శించి అక్కడి సేవల నాణ్యత, వైద్య పరీక్షల నిర్వహణ, దరఖాస్తుల పరిష్కార వేగం, ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి అర్హులైన దివ్యాంగుడికి యుడిఐడి కార్డు అందేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు.సదరం క్యాంపు కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఉన్న లోటుపాట్లను గుర్తించడం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, దివ్యాంగుల సంక్షేమ శాఖ, డి ఆర్ డి ఏ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి దివ్యాంగులకు వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు.ప్రత్యేకంగా నాగర్‌కర్నూలు జిల్లా పరిధిలోని అచ్చంపేట నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన నల్లమల్ల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న చెంచు గిరిజనుల కోసం ప్రత్యేక మొబైల్ సదరం యుడిఐడి శిబిరాలను నిర్వహణతో పాటు అచ్చంపేట ప్రభుత్వాసుపత్రిలో సదరం క్యాంపు ఏర్పాట్ల ప్రతిపాదనల సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.



# మహబూబ్‌నగర్



## రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన కార్యక్రమం

**మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 1 (వార్తావేదిక సూర్య):** రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా నవాబ్‌పేట పట్టణంలో శనివారం ఎస్ఐ వాకిటి నరేందర్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వాకిటి నరేందర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించే వారు సీటు బెల్ట్ ధరించాలని, అతివేగంగా వాహనాలు నడపరాదని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. అదేవిధంగా ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగించరాదని, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు గుర్తులను తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా ట్రాఫిక్ నియమాలను పాటించి సురక్షిత సమాజ నిర్మాణానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నవాబ్‌పేట పోలీస్ స్టేషన్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వ్యాపారులు, వాహనదారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం..

### బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి...

**మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 1(వార్త వేదిక సూర్య ):**



రాజాపూర్ మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన బొక్క లక్ష్మయ్య (80) మృతి చెందారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులకు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5,000 ఆర్థిక సహాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ సర్పంచ్ పూజారి శేఖర్, సత్యం, శ్రీశైలం, గ్రామస్తులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జైలు సూపరింటెండెంట్‌గా దార్ల కాళిదాస్ కు బాధ్యతలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 1 (వార్త వేదిక సూర్య):** మహబూబ్‌నగర్ జిల్లా జైలు సూపరింటెండెంట్‌గా, జిల్లా సబ్ జైళ్ల అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దార్ల కాళిదాస్ శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిశారు.



1999 బ్యాచ్‌కు చెందిన జైళ్ల శాఖ అధికారి అయిన దార్ల కాళిదాస్ బదిలీపై మహబూబ్‌నగర్ జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా జైళ్లలో క్రమశిక్షణ, భద్రత, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ఖైదీల సంక్షేమం, పునరావాస కార్యక్రమాల సమర్థ అమలుకు కృషి చేస్తామని తెలిపారు.

జైళ్లలో సానుకూల వాతావరణం నెలకొల్పడంతో పాటు ఖైదీలలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, సామాజిక పునరావాసానికి అవసరమైన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

దార్ల కాళిదాస్ గతంలో చంచల్‌గూడ కేంద్ర కారాగారం, చర్లపల్లి కేంద్ర కారాగారం, ఓపెన్ జైలు తదితర జైళ్లలో వివిధ హోదాల్లో సేవలందించి విశేష పరిపాలనా అనుభవాన్ని సంపాదించారు.

కాగా, మహబూబ్‌నగర్ జిల్లా జైలు సూపరింటెండెంట్‌గా పనిచేసిన శశికాంత్ చంచల్‌గూడ కేంద్ర కారాగారానికి బదిలీ కావడంతో, ఆయన స్థానంలో దార్ల కాళిదాస్ బాధ్యతలు స్వీకరించారు.

## జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా నర్సింహులు బాధ్యతల స్వీకరణ..

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 1 (వార్త వేదిక సూర్య):** మహబూబ్‌నగర్ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి (సీపీఓ)గా బి. నర్సింహులు శనివారం బాధ్యతలు స్వీకరించారు. గణాంక శాఖ డైరెక్టర్, హైదరాబాద్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఆయనకు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇటీవల జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కె. రవీందర్ జూలై 31న పదవీ విరమణ చేయడంతో ఏర్పడిన ఖాళీని భర్తీ చేస్తూ, ప్రస్తుతం జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంలో గణాంక అధికారిగా విధులు నిర్వహిస్తున్న బి. నర్సింహులను సీపీఓగా నియమించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నర్సింహులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రణాళిక, గణాంక విభాగాల పనితీరును మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు. నూతన జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా బాధ్యతలు చేపట్టిన నర్సింహులకు జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, గణాంక శాఖ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది అభినందనలు తెలియజేస్తూ, వారి పదవీకాలం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.



www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
https://epaper.vaarthavedikasurya.com

# జెడ్పీహెచ్ఎస్‌లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు

**రామన్నపేట (వార్తా వేదిక సూర్య) ఆగస్టు 1**

రామన్నపేట మండలం, సిరిపురం గ్రామ జెడ్పీహెచ్ఎస్ (గ్రామ) నందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం న్యాయ విజ్ఞాన సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గౌరవనీయ ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి శిరీష గారు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో ఆప్యాయంగా మమేకమై, వారికి న్యాయ అవగాహన కల్పించారు. భారత రాజ్యాంగ విలువలు, ప్రాథమిక విధులు, బాలల హక్కులు, బాలల రక్షణ చట్టాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలలపై లైంగిక వేధింపుల నివారణకు సంబంధించిన గ్రాజూరా చట్టం, మంచి స్పర్శ -- చెడు స్పర్శ మాదకద్రవ్యాల దుర్వినియోగ నివారణ, ఉచిత న్యాయ సహాయం (గావస్త్రుశ్రీ చాఅఎ), న్యాయాన్ని పొందే హక్కు, సైబర్ భద్రత వంటి అంశాలపై విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు. అదేవిధంగా జూనియర్ సివిల్ జడ్జి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ శ్రీ సుక్క శ్రవణ్ కుమార్ గారు కూడా పై అంశాలపై విద్యార్థులకు చట్టపరమైన అవగాహన కల్పిస్తూ, వారి హక్కులు, బాధ్యతలు, చట్టాలను గౌరవించే విధానం, సైబర్ నేరాల నుండి రక్షణ, బాలల భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విపులంగా వివరించారు. సందేహాలు అడిగిన విద్యార్థులకు సమాధానాలు ఇచ్చి, చట్టాల పై ఆసక్తి పెంపొందేలా ప్రోత్సహించారు. కార్యక్రమం అనంతరం గౌరవనీయ న్యాయమూర్తి శ్రీమతి శిరీష గారు విద్యార్థులను వివిధ అంశాలపై ప్రశ్నించి, సరైన సమాధానాలు చెప్పిన వారికి ప్రోత్సాహకంగా పెన్నులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ సభ్యులు శ్రీశైలం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బందివిద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల్లో న్యాయ అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పలువురు అభిప్రాయపడ్డారు





# యాదాద్రి భువనగిరి

# వన మహోత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





**భువనగిరి టౌన్ ఆగస్ట్ 01 వార్త వేదిక సూర్య :**

భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా 5 నుంచి 6 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా విస్తృత స్థాయిలో వన మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రం లో 60 వేల మొక్కలు నాటే లక్ష్యంతో కార్యక్రమం కొనసాగుతుంది అని తెలిపారు .పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న ఎమ్మెల్యే కుంభం పచ్చదనం పెంపు ద్వారా స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణం అందుబాటులోకి వస్తాయని అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి పెంచడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. నేడు నాటిన ప్రతి మొక్కను కాపాడుతూ భావితరాలకు పచ్చని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రజలంతా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎండి అవేస్ ఉల్ రహమాన్ చిస్తి. మున్సిపల్ చైర్పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి--రవికుమార్, వైస్ చైర్పర్సన్ పోతంశెట్టి మంజుల--వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా అటవీ శాఖ అధికారి డీఎఫ్ఓ సుధాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, అటవీ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యోదయ లబ్ధిదారులకు అన్యాయం చేసే ఆహార భద్రత చట్ట సవరణలను ఉపసంహరించుకోవాలి

**కొండమడుగు నర్సింహ**



**భువనగిరి టౌన్ ఆగస్టు 1 వార్త వేదిక సూర్య**

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న జాతీయ ఆహార భద్రత చట్టం (చీఖీగూా) సవరణలను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు.

భువనగిరిలో సుందరయ్య భవన్‌లో కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి 20వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య అధ్యక్షతన నిర్వహించిన "ఆహార భద్రత చట్టం -- కేంద్ర ప్రభుత్వ వైఖరి" అంశంపై ఈ సందర్భంగా కొండమడుగు నరసింహ మాట్లాడుతూ, ప్రతిపాదిత సవరణలతో అంత్యోదయ కార్డుదారులకు ప్రస్తుతం అందుతున్న ఉచిత రేషన్ కోటా తగ్గే అవకాశం ఉందని, అత్యంత పేద కుటుంబాలకు అందించే నెలకు 35 కిలోల ఉచిత ఆహార ధాన్యాల పంపిణీపై కూడా ప్రభావం పడుతుందని అన్నారు. కొత్త నిబంధనల పేరుతో అర్హులైన నిరుపేదలు, వృద్ధులు, వితంతువుల అంత్యోదయ కార్డులు రద్దయ్యే పరిస్థితి ఏర్పడవచ్చని పేర్కొన్నారు. రోజువారీ కూలీపై ఆధారపడే పేద కుటుంబాలకు సబ్సిడీ ఆహారం అందకపోతే వారి జీవనం మరింత సంక్షోభంలో పడుతుందని, మార్కెట్ ధరలకు ధాన్యాలు కొనుగోలు చేయడం సాధ్యం కాక ఆకలి సమస్యలు తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉందని అన్నారు. పేదల ఆహార హక్కులను దెబ్బతీసే ఎలాంటి సవరణలనైనా ప్రభుత్వం విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సాయుధ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి భూమి, భుక్తి, వెట్టి చాకిరి నిర్మూలన కోసం జీవితాంతం పోరాడారని గుర్తు చేసిన నర్సింహ, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలపై అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, తిరందాసు గోపి విజ్ఞాన ట్రస్టు అధ్యక్షులు గద్దె నర్సింహ, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొలుపుల వివేకానంద, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ తదితరులు ప్రసంగించారు. అలాగే ప్రజా సంఘాల నాయకులు గద్దం వెంకటేష్, లావుడియా రాజు, అన్నంపట్ల కృష్ణ, బుర్రు అనిల్, వడ్డబోయిన వెంకటేష్, గాడి శ్రీనివాస్, గంధమల్ల మాతయ్య, బర్ల వెంకటేష్, కొత్తపల్లి లలిత, వి. రాంబాబు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# నాంచారిపేట నూతన పంచాయతీ కార్యదర్శికి ఘన సత్కారం

**అంకితభావంతో పనిచేసి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ఆకాంక్ష**

**శాలువాతో సన్మానించిన వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు**



**మోటకొండూరు, ఆగష్టు 1(వార్త వేదిక సూర్య)**

యాదాద్రి భువనగిరి జిల్లా నాంచారిపేట గ్రామానికి నూతన పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్‌ను శనివారం గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా సన్మానించారు. 6వ వార్డు సభ్యుడు ఫైళ్ల మహేష్ రెడ్డి, పీసరి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన కార్యదర్శికి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధికి పాలకవర్గ సభ్యులు, ప్రజలంతా కలిసికట్టుగా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజలు పాల్గొని నూతన కార్యదర్శికి శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ భువనగిరి పట్టణ ఉపాధ్యక్షుడిగా పోకల యాదగిరి నియామకం



**భువనగిరి టౌన్ ఆగస్ట్ 01 వార్త వేదిక సూర్య :**

భువనగిరి కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడిగా పోకల యాదగిరిని నియమించారు. ఈ సందర్భంగా ఆయన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పోకల యాదగిరి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి పార్టీ బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేస్తానని, పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తలతో సమన్వయంగా ముందుకు సాగుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ తాంగెళ్లపల్లి శ్రీవాణి రవి. గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్ చిష్తీ, మున్సిపల్ వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కూర వెంకటేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భువనగిరి టౌన్ ఆగస్టు 1 వార్త వేదిక సూర్య**

భువనగిరి పట్టణంలో శ్రీ సీతారామాంజనేయ సహిత సంతోషిమాత ఆలయంలో ఆలయ చైర్మన్ చాగంటి సురేష్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో శ్రీ సీతారామాంజనేయ స్వామివారిని, సంతోషిమాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భక్తులకు అన్నదానం చేయడం మహోన్నతమైన సేవా కార్యక్రమమని అన్నారు. సమాజంలో ఐక్యత, మానవతా విలువలను పెంపొందించడంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ చైర్మన్ చాగంటి సురేష్‌తో పాటు ఆలయ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూర వెంకటేశ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, భక్తులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత చైతన్య మహాసభను జయప్రదం చేయండి

**రామన్నపేట (వార్త వేదిక సూర్య) ఆగస్టు 1**

ఈనెల 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ చేనేత ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 5న కరీంనగర్ జగిత్యాల రోడ్డులోని పద్మశాలి భవన్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి చేనేత మహాసభను జయప్రదం చేయాలని చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి పెండెం లక్ష్మీనారాయణ, రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు బూరుగు వెంకటేశం పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంతో పాటు మండలంలోని సిరిపురం గ్రామంలో చేనేత చైతన్య మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహాసభలో 17 మంది పద్మశాలి మున్సిపల్ చైర్మన్ లను, కౌన్సిలర్లు కార్పొరేటర్లకు, నూతనంగా ఎన్నికైన చేనేత సహకార సంఘాల అధ్యక్షులను సత్కరించనున్నట్లు వారు తెలిపారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కమలాకర్, మేయర్ కొనగాని శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్లు గూడూరు శ్రీనివాస్, దూలం వెంకటరమణ, రాజ్యసభ మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్, రిటైర్డ్ ఐఏఎస్ పి చిరంజీవిలు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారని వారు తెలిపారు. పద్మశాలి ప్రజాప్రతినిధులు, సహకార సంఘాల అధ్యక్షులు, వృత్తిదారులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహాసభను జయప్రదం చేయాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో చేనేత ఐక్యవేదిక యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాపోలు రాజశేఖర్, సిరిపురం చేనేత సహకార సంఘం అధ్యక్షులు రాపోలు షణ్ముఖం, పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి, సిరిపురం పద్మశాలి సంఘం అధ్యక్షులు జెల్ల శ్రీనివాస్, డిసిఎంఎస్ మాజీ డైరెక్టర్ జెల్ల వెంకటేష్, మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, మాజీ ఎంపీటీసీలు పున్న వెంకటేశం, బడుగు రమేష్, సిల్క్ చేనేత సహకార సంఘం డైరెక్టర్ మహేశ్వరం అశోక్, చేనేత నాయకులు కైరం కొండ నందు, కొంగరి నరసింహ, గంజి అశోక్, చిందం ఉమాకాంతం, తదితరులు పాల్గొన్నారు.



# మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న బీజేపీ ప్రభుత్వం

**- జంతర్ మంతర్‌లో విద్యార్థులపై దాడి ప్రజాస్వామ్యంపై దాడే**

**- విద్యార్థి నాయకులపై కక్షసాధింపు చర్యలు వెంటనే విరమించుకోవాలి**

**రామన్నపేట (వార్తా వేదిక సూర్య ) ఆగస్టు1**

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ,ప్రజల అసలు సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బండారు రవి కుమార్ విమర్శించారు. ప్రజా వ్యతిరేక ఆర్థిక విధానాలతో దేశ ప్రజలపై భారాలు మోపుతూ, మరోవైపు ప్రజాస్వామ్య హక్కులను హరిస్తోందని ఆయన అన్నారు. రామన్నపేట సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంజీ గార్డెన్‌లో నిర్వహించిన మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దేశంలో పెరుగుతున్న మతోన్మాద రాజకీయాలను ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలని కోరారు. టీవల ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన పోలీసు దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య దేశంలో విద్యార్థులు తమ సమస్యలను వ్యక్తం చేసే హక్కు రాజ్యాంగం కల్పించిందని, అలాంటి ఉద్యమాలను అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.



విద్యార్థి నాయకులపై కక్షసాధింపు చర్యలను వెంటనే విరమించుకోవాలని,అక్రమ కేసులను ఎత్తివేయాలని, ప్రజాస్వామ్య విలువలను కేంద్ర ప్రభుత్వం కాపాడాలని డిమాండ్ చేశారు. శిక్షణా తరగతులు ప్రారంభానికి ముందు సిపిఎం సీనియర్ కామ్రేడ్ పబ్బతి లింగయ్య పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కచం కృష్ణమూర్తి 20వ వర్ధంతి, మాజీ సిపిఎం మండల కమిటీ సభ్యుడు పిట్టల శ్రీనివాస్ ద్వితీయ వర్ధంతి సంద ర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు. వారి ఆశయాలు, త్యాగ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజల హక్కుల సాధన కోసం మరింత కృషి చేయాలని నాయకులు పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్య దర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శివర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమతు, జంపాల అండాలు,కల్లూరి నగేష్, మండల కమిటి సభ్యులు గొరిగే సోములు, గన్నెబోయిన విజయభాస్కర్, బావండ్లపల్లి బాలరాజు, గాదె నరేందర్, మీర్ ఖాజా అలీ, నాగటి ఉపేందర్, వేముల సైదులు,ఎండీ రషీద్,పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్,డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు శానాగొండ రాము, మెట్టు శ్రవణ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు మేడి ముకుంద, నాగటి లక్ష్మణ్,పులి బిక్షం, శానాగొండ వెంకటేశ్వర్లు, జితేందర్,కొమ్ము అంజమ్మ తదితరులు పాల్గొన్నారు



వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 74 || ఆదివారం ఆగస్టు, 2, 2026 ||



# యాదాద్రి భువనగిరి

## సీపీఐ సీనియర్ నాయకుడు గౌరెల్లి నరసయ్య కన్నుమూత

**పార్టీ జెండా కప్పి నివాళులర్పించిన సీపీఐ నాయకులు**

**ఆయన మరణం పార్టీకి తీరని లోటన్న మండల కార్యదర్శి మాణిక్యం**



మోటకొండూరు, ఆగష్టు 1(వార్త వేధిక సూర్య) మండలంలోని చాడ గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు గౌరెల్లి నరసయ్య శనివారం మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని సీపీఐ మండల కార్యదర్శి గాదేగాని మాణిక్యం, సహాయ కార్యదర్శి ముసుకు పెంటారెడ్డి సందర్శించి, పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాణిక్యం మాట్లాడుతూ.. చిన్ననాటి నుంచే సీపీఐ పోరాటాలకు ఆకర్షితులై, మచ్చ సింహారితో కలిసి ఎన్నో భూపోరాటాల్లో నరసయ్య చురుకుగా పనిచేశారని గుర్తుచేశారు. పేదల పక్షాన నిలిచిన ఆయన మరణం పార్టీకి తీరని లోటని పేర్కొంటూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గ్రామ కార్యదర్శి సుప్పరి సోములు, నాయకులు రాపాక నరసింహులు, సుప్పరి భాగ్యమ్మ, ఎండీ ఇసుబ్, సుప్పరి సాయిలు, మ-ంస్తాల రాములు, రాపాక ఉమా పాల్గొన్నారు.

## వాము కుమ్మరుల బతుకు చిత్రాలు పుస్తక ఆవిష్కరణ సభను విజయవంతం చేయాలి

**దరిపల్లి ప్రవీణ్ కుమార్**



భువనగిరి టౌన్ ఆగస్ట్ 01 వార్త వేదిక సూర్య భువనగిరి దరిపల్లి అనంత రాములు ఆడిటోరియం, కృషి ఐటీఐ క్యాంపస్, పుస్తక ఆవిష్కరణ సభ పోస్టర్‌ను తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (౧=ఖూ)కుమ్మర సంఘం (౧=ఖూ) యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుస్తకం కుమ్మర సమాజ జీవన గాథ, వారి శ్రమ, కళా నైపుణ్యం, సంప్రదాయ వృత్తి గౌరవం, సామాజిక ప్రస్థానాన్ని ప్రతిబింబించే విలువైన గ్రంథమని అన్నారు. భావితరాలకు కుమ్మరుల చరిత్రను అందించే అరుదైన సాహిత్య సంపదగా ఇది నిలుస్తుందని పేర్కొన్నారు. పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రముఖ సాహితీవేత్తలు, విద్యావేత్తలు, సామాజికవేత్తలు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించనున్నారని తెలిపారు. కుమ్మరుల వృత్తి పరిరక్షణ, సంప్రదాయ కళల అభివృద్ధి, సామాజిక ఐక్యత, యువత పాత్ర వంటి అంశాలపై చర్చలు నిర్వహించనున్నట్లు చెప్పారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని మండలాల కుమ్మర సంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, మహిళా, యువజన విభాగాల ప్రతినిధులు, వృత్తిదారులు, విద్యార్థులు, మేధావులు, ప్రజాప్రతినిధులు, కుమ్మర బంధువులందరూ కుటుంబ సమేతంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు తాడూరు వెంకటేష్, కోశాధికారి తాడూరి ఆంజనేయులు, సెక్రటరీ గుమ్మిడెల్లి రమేష్, జీవిలేకపల్లి విటల్ స్వామి, ప్రచార కార్యదర్శి గుమ్మిడెల్లి భాస్కర్, రాష్ట్ర వృత్తిదారుల విభాగం ప్రధాన కార్యదర్శి గంగాధరి జంగయ్య, ఏదునూరి మల్లేశం, చౌటుప్పల్ మండల అధ్యక్షుడు సిలివేరు శ్రీనివాస్, భువనగిరి మండల కార్యదర్శి ఏదునూరి నరేష్, ఏదునూరి చంద్రయ్య, గంగాధరి మల్లేశం, ఏదునూరి వెంకటేశం, దశరథ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన సదస్సు



మోత్కూరు, ఆగష్టు 01 ( వార్త వేదిక సూర్య): తక్కువ నీటి లభ్యత ఉన్న పరిస్థితులల్లో కంది కూరగాయలు, పూల పంటలు, నేటి సదుపాయం ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ వంటి ప్రత్యామాయ పంటలను సాగు చేయడం ద్వారా వర్షాభావ పరిస్థితుల్లో ప్రభావాన్ని తగ్గించుకోవడంతో పాటు రైతుల ఆదాయాన్ని తిరికరించుకోవచ్చుని మండల వ్యవసాయ అధికారిణి వడ్డేమాన్ కీర్తి అన్నారు. శనివారం మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం లో ఎల్ ని నో ప్రభావాలపై మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం సబ్సిడీపై కంది విత్తనాలు పి.ఆర్.జిబిబి176 రకం అనాజిపురం రైతు వేదికలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మొగుళ్ళ అనురాధ శ్రీనివాస్ రెడ్డి, ఏ ఈ ఓ ఆర్. సింహప్రసాద్, రైతులు సైదులు, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.






### అంగరంగ వైభవంగా ప్రారంభమైన

# శ్రీ ఆందోల్ మైసమ్మ బోనాల మహోత్సవాలు

చౌటుప్పల్ ఆగస్టు 1 వార్తా వేదిక సూర్య యాదాద్రి భువనగిరి జిల్లా లోని చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం లోని శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయంలో శనివారం బోనాల మహోత్సవాలను పురస్కరించుకొని దేవాలయంలో దేవాదాయ జిల్లా సహాయ కమిషనర్ కె భాస్కర్ పాల్గొని ప్రత్యేక పూజలు అఖండ దీపారాధన గణపతి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విచ్చేయుచున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు





కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. అనంతరం కొమ్మిరి శెట్టి విజయ్ కుమార్ శిరీష దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సల్వాది మోహన్ బాబు , కార్యనిర్వాహణాధికారి మరియు కంచర్ల అశ్విన్ రెడ్డి, దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులు ఈడుదుల బాబు, బేతాళ నరసింహ, సిద్దిపేట ఆనందరెడ్డి, వెంకిర్యాల శివ, బాలగోని శ్రీకాంత్ గౌడ్, బొంతల యువరాజ్, మన్నే మహేందర్ రెడ్డి, దౌడీ రాజేష్ పన్నాల, మహేందర్ రెడ్డి, ధేప రాజీవ,పంతంగి రమేష్, జొన్నగంటి దాసు,చిట్టెంపల్లి సబిత, వల్లూరి శివప్రసాద్ శర్మ మరియు గ్రామ ప్రముఖులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరాపై అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలి

**భాస్కరరావు**

మోత్కూరు, ఆగష్టు 01 ( వార్త వేదిక సూర్య); వర్షాబావ పరిస్థితులలో తాగునీటి బోర్లు ఎండిపోయే ప్రమాదం ఉందని నీటి సరఫరాల్లో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఎ .భాస్కరరావు అన్నారు. మోత్కూరు ఎంపిడిఓ కార్యాలయంలోని పట్టణంలో తాగునీటి సరఫరా పరిస్థితి పై శనివారం సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మోత్కూరు పెద్ద చెరువు కట్ట మరమ్మతుల కారణంగా మిషన్ భగీరథ నీరు రాకపోవడం పై ఆరా తీయగా గ్రిడ్ పైప్ లైన్ స్వల్పంగా దెబ్బతిన్న నేపథ్యంలో పైప్‌లైన్‌కు మరమ్మతులు పూర్తి చేయించడంతో ప్రస్తుతం నీటి సరఫరాలో ఏలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. తాగునీటి సమస్యలపై



అధికారులు తక్షణమే స్పందించి, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని భాస్కర రావు ఆదేశించారు. నీటి సరఫరా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బాలాజీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

మోత్కూరు, ఆగష్టు 01 ( వార్త వేదిక సూర్య): మరణించిన తన స్నేహితుడి జ్ఞాపకార్థం పేరిట తాము చదువుకున్న పాఠశాలలో విద్యార్థులకు ఆయన బాల్య స్నేహితులు బ్యాగులు పంపిణీ చేయడం అభినందనీయమని మోత్కూరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సి.వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలంలోని పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో. 2014బిబి15 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థి రాపోలు శ్రీకాంత్ 3 వర్థంతి పురస్కరించుకొని ఆయన బాల్య స్నేహితులు తాము చదువుకున్న పాఠశాల 65 మంది విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆ పాఠశాల



ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండ రమా విజయ్ రెడ్డి ఉపసర్పంచ్ దండబోయిన సత్తయ్య పూర్వ ప్రధానోపాధ్యాయులు ఆకవరం వల్లభాయ్, ధర్మారపు వెంకటయ్య ఉప్పలయ్య విద్యా కమిటీ చైర్మన్ కురిమేటి అనిత ఉపాధ్యాయులు లింగమల్లు వెంకటేశ్వర్లు దర్శనం వెంకన్న తిరుపతి మల్లయ్య యాదయ్య శ్రీకాంత్ తల్లిదండ్రులు ముత్తయ్య ,వెంకటమ్మ ,శిరీష పరుశురాం ,స్నేహితులు ఉయ్యాల సతీష్ సాయికిరణ్ శివ సందీప్ తాళ్ల పెల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాచం కృష్ణమూర్తి స్ఫూర్తితో భూ పోరాటాలను ఉధృతం చేద్దాం

**ఎస్ వీరయ్య సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు**



వలిగొండ ఆగస్టు 1 ( వార్తావేదిక సూర్య ) : కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి స్ఫూర్తితో భూ పోరాటాలను ఉధృతం చేద్దామని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య పిలుపునిచ్చారు. శనివారం రోజున సిపిఎం మండల కార్యాలయంలో కొండే కిష్టయ్య అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశం సందర్భంగా కాచం కృష్ణమూర్తి 20వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసిన అనంతరం వీరయ్య మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వందలాది గ్రామాల్లో వేలాదిమంది పేదలకు ప్రభుత్వ బంజరాయి, పోరంబోకు, చెరువు శిఖం భూములను భూస్వాముల ఆధీనం నుండి ఎర్రజెండాలు పాతి ప్రజలకు పంచిపెట్టిన గొప్ప నాయకులు కాచం కృష్ణమూర్తి అన్నారు ఆయన స్ఫూర్తితో నేడు భూమిలేని పేదలకు ప్రభుత్వ భూములను పంచి ఇండ్లు ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు సాధించేందుకు పోరాటాలను నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం, కందడి సత్తిరెడ్డి, వాకిటి వెంకటరెడ్డి, మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, చీరక శ్రీశైలం రెడ్డి,కలుకూరి ముత్యాలు,కర్ణకంటి యాదయ్య,కవిడే సురేష్, దుబ్బ లింగం,బూడిద మనమ్మ, ప్రజా సంఘాల నాయకులు వేముల నాగరాజు,ఉండాటి పాపయ్య, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు, సంక్షేమ హామీలను వెంటనే అమలు చేయాలి

**- రాష్ట్ర ఉద్యమకారుల సంఘం**

**అధ్యక్షుడు పూస శ్రీనివాస్**

భువనగిరి టౌన్ ఆగస్టు 01 వార్త వేదిక సూర్య భువనగిరి జిల్లా కేంద్రంలో పెన్షనర్స్ భవనంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమకారులకు గుర్తింపు ఏ విధంగా కల్పిస్తే న్యాయం జరుగుతుందనే అంశంపై క్షేత్రస్థాయిలో ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల అభిప్రాయాలను సమీకరించారు. వాటిని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉద్యమకారుల గుర్తింపు కమిటీకి సమర్పించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుడికి సముచిత గుర్తింపు, గౌరవం కల్పించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ సంఘాల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్న గుర్తింపు కమిటీ, ఏ ఉద్యమకారుడూ విస్మరణకు గురికాకుండా న్యాయం జరిగేలా నివేదిక రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఉద్యమకారులపై నమోదైన కేసులను బేషరతుగా ఎత్తివేయడంతో పాటు నెలకు రూ.30,000 పెన్షన్, 250 గజాల ఇంటి స్థలం, హెల్త్ కార్డు, రూ.100 కోట్ల నిధులతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, రైలు--బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం తదితర హామీలను త్వరితగతిన అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు పూస శ్రీనివాస్, సహాధ్యక్షుడు కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి చల్లా గురుగుల రఘుబాబు, లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మెరుగు మధు, కంచె



మల్లయ్య, సీసా మహేశ్వరి, జిల్లా అధ్యక్షుడు ముష్క జైపాల్ రెడ్డి, పడమటి జగన్మోహన్ రెడ్డి, సుర్వి శ్రీనివాస్, కొలుపుల అమరేందర్, గొర్ల లక్ష్మణ్, గోపగాని గణేష్, పట్టణ అధ్యక్షుడు మంతపురి వినోద్ కుమార్, మాటూరి అశోక్‌తో పాటు పలువురు ఉద్యమకారులు పాల్గొన్నారు.

## బీసీలకు చట్ట సభలలో జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి దామోదర్ రెడ్డి**



మోత్కూరు, ఆగష్టు 01 (వార్త వేదిక సూర్య): బీసీలకు జనాభా ధమాషా ప్రకారం చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం బీసీ హక్కుల సాధన సమితి మండల మహాసభ స్థానిక కె.ఆర్ భవన్ బీసీ హక్కుల సాధన సమితి మండల నాయకుడు దొండ రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బీసీలు అంజి రంగాలలో ముందు ఉండాలని ర రాజకీయంగా చైతన్యవంతులు కావాలన్నారు. ఈ సందర్భంగా మండల బీసీ హక్కుల సాధన సమితి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా పోచం కన్నయ్య, ఉపాధ్యక్షులుగా దొండ రాములు, ప్రధాన కార్యదర్శిగా పెండెం వెంకటేశ్వర్లు, సహే కార్యదర్శిగా అంబటి సోమయ్య, కోశాధికారిగా తాడూరు లక్ష్మీ నర్సయ్య లతో పాటు మరి కొంతమందిని కార్యవర్గ సభ్యులుగా నియమించినట్లు నూతన అధ్యక్షులు కన్నయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, బిసి హక్కుల సాధన సమితి నాయకులు చాపల అంజయ్య, దొండ ఎల్లయ్య, బి నర్సయ్య, భువనగిరి ముత్యాలు, బోయిని వెంకన్న,తొట్ల యాదగిరి, కొల్లు లక్ష్మయ్య ఎలుగు బిక్షం తదితరులు పాల్గొన్నారు.


## పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో ఉద్యోగులు ఏవరైనా రిటైర్డ్ అవుతున్నారా ! అయితే వారికి మీరు శుభాకాంక్షలు తెలుపాలనుకుంటున్నారా

మా వార్త వేదిక సూర్య దినపత్రిక ద్వారా తెలియజేయగలరు.

పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183


Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**